TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 117 | శనివారం 21-12-2024 | పేజీలు : 5 | వెల :4/-

# ధరణి దోపిడికి భూ భారతితో చెక్

**హైదరాబాద్ :** అసలు ధరణిని ముందు కనిపెట్టింది కేసీఆర్ కాదని, 2010లోనే ఒరిస్సాలో ఈ-ధరణి తీసుకొచ్చారని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. బీఆర్ఎస్ సభ్యులు సభలో చర్చను పక్కదారి పట్టించేలా చూస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీలో నేడు జరిగిన భూ భారతి బిల్లు చర్చలో ఆయన మాట్లాడుతూ.. సభా మర్యాదలకు ఉల్లంఘన కలిగించి సభాపతి పైనే దాడి చేస్తామన్న ధోరణిలో బిఆర్ఎస్ సభ్యులు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మర్యాద లేకుండా స్పీకర్‌పైనే పేపర్లు విసిరేశారని మండిపడ్డారు. చర్యలు తీసుకునే పరిస్థితులు వచ్చినా స్పీకర్ ఓపికతో వ్యవహరించారని అన్నారు. భూముల కోసం ఎంతో మంది యోధులు త్యాగాలు చేశారు. అధికారం, అహంకారంతో కొంతమంది ఆధిపత్యం కోసం దాడులు చేశారు. భూమి కోసం, భుక్తి కోసం సాయుధ పోరాటం చేశారని గుర్తుచేశారు. భూమి కోసం సకల జనులు పోరాడిన సందర్భాలు ఉన్నాయన్నారు. చట్టాలతో యజమానుల హక్కులను కాపాడుకుంటూ వస్తున్నట్లు ప్రకటించారు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌ను పీవీ నరసింహా రావు తీసుకొచ్చారన్నారు. ఇందిరా హయాంలో అసైన్‌మెంట్ భూముల పంపిణీ జరిగిందని వివరించారు. యూపీఏ హయాంలోనే భూభారతి పేరుతో దేశవ్యాప్తంగా సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు గుర్తుచేశారు. నిజామాబాద్‌లో పైలెట్ ప్రాజెక్ట్ శ్రీకారం చుట్టారని సీఎం అన్నారు.



తెలంగాణలో ప్రతి సమస్య భూమితోనే ముడిపడి ఉందని.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేది కూడా భూమి అన్నారు. కానీ గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి మాత్రం రైతులను వారి భూములకు దూరం చేసిందన్నారు. ధరణి వెబ్ సైట్ అందుబాటులోకి వచ్చాక అనేక అక్రమాలు జరిగాయి అన్నారు. ఆర్థిక నేరాలకు పాల్పడే దేశాల్లోని సంస్థ చేతికి ధరణి పోర్టల్ నిర్వహణను అప్పగించారని అన్నారు సీఎం రేవంత్. ఫిలిప్పీన్స్, సింగపూర్, కెమెన్ హైలాండ్స్, వర్జిన్ హైలాండ్స్ వంటి దేశాలకు రైతుల సమాచారం వెళ్లిందని తెలిపారు. ధరణి పోర్టల్ నిర్వహణ ఏ కంపెనీ చేతిలోకి వెళ్ళినా సీఈఓ గా గాదే శ్రీధర్ రాజే ఉన్నారని పేర్కొన్నారు. శ్రీధర్ రాజు ద్వారా విదేశాలకు సమాచారాన్ని పంపించారని ఆరోపించారు. అత్యంత సున్నితమైన సమాచారాన్ని విదేశీయుల చేతిలో పెట్టారని.. ఈ తీవ్రమైన నేరానికి పాల్పడిన బాధ్యులకు తప్పకుండా శిక్ష పడాలన్నారు. విదేశాలకు వెళ్లి వివరాలు ఇవ్వాలని కోరినా వారు సహకరించడం లేదని తెలిపారు సీఎం రేవంత్.సమాచారాన్ని పూర్తిగా దుర్వినియోగం చేశారని అన్నారు సీఎం. ఈ పోర్టల్ నిర్వహిస్తున్న సంస్థ సిఈవో గాదే శ్రీధర్ రాజు ద్వారా డేటాను విదేశాలకు పంపించారని పేర్కొన్నారు. అక్కడ వాళ్ళు ఒక్క క్లిక్ కొడితే మన సమాచారం అంతా నాశనం అవుతుందని.. ఇక్కడి సర్వర్లు కూడా క్రాష్ అవుతాయని తెలిపారు. అందుకే మేము అధికారంలోకి రాగానే

మిగతా 2లో

- కేటీఆర్ కుదుర్చుకున్న ఒప్పందం విలువ రూ. 600 కోట్లు: రేవంత్ రెడ్డి
- ఈ-కార్ రేసింగ్ ప్రతినిధులు తనను కలిశారన్న రేవంత్
- రూ. 600 కోట్ల డబ్బులు రావాల్సి ఉందని చెప్పారన్న సీఎం
- తాను జాగ్రత్త పడటం వల్ల రూ.450కోట్లు మిగిలాయని వ్యాఖ్య
- భూ భారతి బిల్లుకు అసెంబ్లీ ఆమోదం
- యూపీఏ హయాంలోనే భూభారతి పేరుతో దేశవ్యాప్తంగా సంస్కరణలకు శ్రీకారం
- భూముల కోసం ఎంతో మంది యోధులు త్యాగాలు చేశారు

# ఆకస్మిక తనిఖీలు చేస్తా!: సీఎం చంద్రబాబు

- పెనమలూరు నియోజకవర్గం గంగూరులో చంద్రబాబు పర్యటన
- ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన...
- రైతులతో ముఖాముఖి



**అమరావతి:** ఏపీ సీఎం చంద్రబాబు నేడు కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం గంగూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తర్వాత, రైతులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. భవిష్యత్తులో ధాన్యం సేకరణ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తానని వెల్లడించారు. "గోనె సంచులు ఎక్కడ నుంచి వెళ్లాయో అనే దానిపై కచ్చితంగా ఉంటాం. బియ్యం అక్రమ రవాణాను అరికడతాం. బియ్యం స్మగ్లింగ్, రీసైక్లింగ్ విషయంలో కఠినంగా ఉంటాం" అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. రైతులు ఏ మిల్లులో ధాన్యం అమ్ముకోవాలనుకుంటే ఆ రైస్ మిల్లులో అమ్ముకోవచ్చని, రైతు అనుకూలతను బట్టి తనే ఎంచుకునే సదుపాయం కల్పిస్తామని చెప్పారు. దళారీ వ్యవస్థపై కచ్చితమైన చర్యలుంటాయని, దళారీ వ్యవస్థ ఉండేందుకు వీల్లేదని స్పష్టం చేశారు.త్వరలో సైలోస్ సిస్టమ్ కూడా రైతులకు అందుబాటులోకి తీసుకుని

మిగతా 2లో

# అంబేద్కర్ రచ్చ .. నిరవధికంగా వాయిదా



**ఢిల్లీ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అవమాన పరిచారంటూ ఇండియా కూటమి నేతలు పార్లమెంట్ శీతాకాల సమావేశాల చివరి రోజైన శుక్రవారం పార్లమెంట్ వద్ద నిరసన చేపట్టారు. విపక్ష నేతల నిరసనకు పోటా పోటీగా ఎన్డీయే కూటమి నేతలు సైతం ప్లకార్డులతో ఆందోళనకు దిగారు. దీంతో సభ్యుల తీరుపై అసహనం వ్యక్తం చేసిన లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.కాగా, జమిలి ఎన్నికల బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 25న ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశం మొదటి వారంలో పలు మార్లు వాయిదా పడింది. రాజ్యాంగం, ఫెడరలిజం, ప్రజాస్వామ్యంపై డిబేట్,బీఆర్ అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు, ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌పై విపక్షాల అవిశ్వాస తీర్మానం, ప్రియాంక గాంధీ లోక్‌సభ అరంగేట్రం వంటి అనేక అంశాలు పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రధాన చర్చకు దారి తీశాయి.పార్లమెంట్ సమావేశాల ప్రారంభం తొలి వారంలో గౌతమ్ అదానీపై అమెరికా వేసిన అభియోగంపై చర్చ జరగాలని డిమాండ్ చేయడంతో పాటు పలు అంశాలపై ప్రతిపక్షాలు నిరసనలు చేపట్టాయి. చర్చకు అధికార పక్షం అంగీకరించకపోవడంతో నిరసనలకు దారి తీసింది.ఈ సెషన్‌లోనే ఒక దేశం, ఒకే ఎన్నికల బిల్లుపై చర్చ జరిగింది. జమిలి ఎన్నికలపై విపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. దీంతో జమిలి ఎన్నికల కోసం లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లుపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం 31 మంది ఎంపీలతో సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)ని ఏర్పాటుచేసింది. ఈ మేరకు తీర్మానాన్ని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్ సమావేశాల చివరి రోజు ఇవాళ జమిలి ఎన్నికల బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి లోక్ సభ పంపింది.

# హైకోర్టులో కేటీఆర్ కు ఊరట



**హైదరాబాద్:** ఈ కార్ రేస్ స్కామ్ లో కెటిఆర్ కు హైకోర్టులో స్వల్పం ఊరట లభించింది.. ఎసిబి తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్ పై నేడు హైకోర్టులో విచారణ జరిగింది.. ఇరు పక్షాలు వాదనలు విన్న హైకోర్టు కెటిఆర్ ను వారం రోజుల పాటు అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది.. తదుపరి విచారణను ఈ నెల 27కి వాయిదా వేసింది. కాగా, ఈ కేసును ఎసిబి విచారణ చేసేందుకు అనుమతి కూడా ఇచ్చింది.. ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని ఎసిబిని కోర్టు ఆదేశించింది..కాగా, హైకోర్టులో కేటీఆర్ కేసు విచారణ వాడీవేడిగా జరిగింది. కేటీఆర్ తరపు లాయర్, ప్రభుత్వ తరపు లాయర్ మధ్య ప్రశ్నోత్తరాలు కొనసాగాయి. ప్రభుత్వం తరుపున అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదిస్తూ.. ఎఫ్ఐఆర్ ద్వారానే దర్యాప్తు జరుగుతుంది.. ప్రతి విషయం ఎఫ్ఐఆర్ లో ఉండదని అన్నారు. దర్యాప్తులో అనేక

మిగతా 2లో

# కేటీఆర్‌లో నిజాయితీ లేదు- సీతక్క ధ్వజం



**హైదరాబాద్:** మాజీ మంత్రి కేటీఆర్ తన సమస్యను రాష్ట్ర ప్రజల సమస్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. కేబినెట్ ఆమోదం తీసుకొని ఈ కార్ రేస్‌కు మాజీ మంత్రి కేటీఆర్ డబ్బులు చెల్లించారా అని ప్రశ్నించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ లో నేడు ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం అనుమతి లేని అంశానికి సభలో చర్చ ఎందుకు అని నిలదీశారు. గవర్నర్ క్లియరెన్స్ ఇచ్చిన కేసుకు సభలో చర్చ అవసరం లేదని స్పష్టం చేశారు. బీఏసీలో ఈ ఫార్ములా మీద చర్చ కోసం బీఆర్ఎస్ ఎందుకు అడగలేదని అన్నారు. ముసుగు వేసుకుని బీఆర్ఎస్ రాజకీయం చేస్తుందని విమర్శించారు.

# డోలీ మోతలకు ఇక మన్యం దూరం రోడ్ల నిర్మాణంతో గిరిజనుల కొత్త ప్రయాణం - పవన్ కల్యాణ్



**సాలూరు** ఒకటే మాట చెబుతున్నా మేం మీ కోసమే పని చేస్తాం. మీకు మాట ఇచ్చి అయిదేళ్లు తర్వాత వచ్చి వెళ్లం . అధికారం లేనప్పుడు తిరిగాం. బుగ్గలు తడమటం తెలీదు, తల నిమరటం రాదు. కన్నీళ్లు తుడిచి పారిపోను. మీకు మాట ఇచ్చాను. రెండు నెలలకు ఒక సారి మన్యంలో తిరుగుతాను. గిరిజన బిడ్డలకు, గిరిజన యువతకు, గిరిజన పెద్దలకు

మిగతా 2లో

# కేసీఆర్ కాపలా కుక్క కాదు . భూములు దోచుకున్న వేటకుక్క : మంత్రి పొంగులేటి



**హైదరాబాద్:** బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రానికి కాపలా కుక్కలాగా లేరని.. వేట కుక్కలా రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపించారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తుల పరం చేశారని అన్నారు. ఇదంతా ఓ పెద్ద దందా అని అన్నారు. 'ధరణి' పై ప్రభుత్వం ఫోరెన్సిక్ ఆడిట్ కు ఆదేశిస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభలో ప్రకటించారు. ఇవాళ అసెంబ్లీ లో భూ భారతి బిల్లు పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ధరణి' పై పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 1.50 వేల కోట్ల విలువ చేసే భూములు చేతులు మారాయని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన భూముల లూటీ పై ఫోరెన్సిక్ ఆడిట్ చేసి నిజాలు నిగ్గు తేల్చుతామన్నారు. ధరణి పేరుతో గత ప్రభుత్వం కొల్లగొట్టిన ఆస్తులను పేదలకు పంచుతామని ప్రకటించారు. దొరల స్వార్థం కోసమే ధరణిని తీసుకువచ్చారని మండిపడ్డారు

# ధరణి దోపిడికి భూ భారతితో చెక్

ఎంతోమంది నిపుణులు, మేధావులు, రైతు నేతలతో చర్చించి ధరణిని రద్దు చేశామని వెల్లడించారు.భూములపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ధరణి పేరుతో ఆర్థిక నేరాలకు పాల్పడ్డారని ఆరోపించారు.భూ భారతి బిల్లుకు తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం లభించింది. ఆర్ఓఆర్ %-% 2020 ని కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తూ.. కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. భూ దస్త్రాలు, యాజమాన్య హక్కుల చట్టం %-% 2024 పేరుతోనే అసెంబ్లీలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ బిల్లును ప్రవేశపెట్టారు. సభ్యుల చర్చ అనంతరం ఈ బిల్లుని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆమోదించారు. ఈ బిల్లుతో ప్రస్తుతం ఉన్న ధరణి రికార్డులను పూర్తిగా ప్రక్షాళన చేయనుంది ప్రభుత్వం. కొత్త చట్టం కింద రికార్డులను నమోదు చేస్తారు. గతంలో రద్దు చేసిన అనుభవదారుడి కాలమ్ ను మళ్లీ సుకురానున్నారు.ఫార్ములా ఈ కార్ రేసులో రూ. 600 కోట్లు లూటీ చేసేందుకే కెటిఆర్ కుట్రలు చేశారని దానిని తాము అడ్డుకున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ఫార్ములా ఈ కార్ రేస్‌పై రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ హెచ్ఎండిఏ నిధులు విదేశాలకు ఎలా వెళతాయని ఆయన ప్రశ్నించారు. ఈ కార్ రేస్ సంస్థతో కెటిఆర్‌కు లోపాయికారీ ఒప్పందం జరిగిందన్నారు. ఫార్ములా ఈ రేసింగ్ ప్రతినిధి తమను కలిశారని, రూ.600 కోట్ల పెండింగ్ నిధులు తెలంగాణకు రావాల్సి ఉందని, వాటిని చెల్లించమని తమను అడిగారని సిఎం వెల్లడించారు. మీరు ఊ అంటే మరోసారి ఈ కార్ రేసింగ్ నిర్వహిస్తామని నిర్వాహకులు తనతో పేర్కొన్నారని ఆయన తెలిపారు. ఎఫ్ఈఓ సంస్థ ప్రతినిధులు తనను కలిసిన తర్వాతే ఈ స్కాం బయటకు తీశామని రేవంత్ అన్నారు. మిగతా డబ్బుల కోసం వాళ్లు తన దగ్గరకు వచ్చినప్పుడే అసలు విషయం తన దృష్టికి వచ్చిందని,వెంటనే తాను జాగ్రత్త పడ్డానని సిఎం తెలిపారు.ఫార్ములా ఈ రేస్‌పై ఏసిబి విచారణ జరుగుతుందని అందుకే పూర్తిగా మాట్లాడటం లేదని రేవంత్ రెడ్డి తెలిపారు. 2023 డిసెంబర్, 2024 డిసెంబర్ వరకు ఏసిబి విచారణకు ముందు వివరాలు అన్ని త్వరలోనే బయట పెడతానని రేవంత్ చెప్పారు.

హెచ్ఎండిఏ ఖాతాలోని నిధులు నేరుగా లండన్‌లోని కంపెనీకి ఎలా వెళ్తాయని సిఎం రేవంత్ ప్రశ్నించారు. నాలుగు సార్లు అసెంబ్లీ సమావేశాలు జరిగాయని ఎప్పుడైనా బిఆర్ఎస్ ఫార్ములా ఈ రేస్ గురించి మాట్లాడిందా అని ఆయన ప్రశ్నించారు. కెటిఆర్ ట్విట్టర్ పిట్ట ఎప్పుడైనా దీనిపై స్పందించారా సడెన్ గా గురువారం చర్చ పెట్టాలని రాద్ధాంతం చేయడం ఎందుకని సిఎం రేవంత్ ప్రశ్నించారు. ఈ కార్ రేసుపై అసెంబ్లీలో కాదు, బిఆర్ఎస్ పార్టీ ఆఫీసులోనైనా చర్చకు రెడీ అని రేవంత్ సవాల్ విసిరారు. రూ.55 కోట్లు చిన్న అమౌంటా? మేం ఒప్పుకోకపోవడం వల్లే ప్రభుత్వం రూ.600 కోట్ల నష్టపోకుండా ఆపగలిగామని ఆయన తెలిపారు.డ్రగ్స్‌తో పట్టుబడితే ఇంట్లో పార్టీ చేసుకోవద్దా అని కెటిఆర్ దబాయిస్తున్నారని, మనం ఏ సంప్రదాయంలో ఉన్నామని సిఎం రేవంత్ ప్రశ్నించారు. ఔటర్ రింగ్‌రోడ్డు అమ్ముకున్నా, హెచ్ఎండిఏ నిధుల నుంచి కోట్లు బదిలీ చేసినా ఏమీ అనొద్దు అన్నట్లుగా బిఆర్ఎస్ తీరు ఉందని ఆయన ఆరోపించారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తామనే తీరుగా బిఆర్ఎస్ ప్రవర్తన ఉందని ఆయన అన్నారు. దీనిని ప్రభుత్వం ఏ మాత్రం సహించదన్నారు. మీరు కూడా (స్పీకర్ ఉద్దేశించి) కొరడా ఝుళిపించాల్సిన సమయం వచ్చినట్టుందని అధ్యక్షా అని సిఎం రేవంత్ తెలిపారు. హరీష్ రావు పరిస్థితి తమకు అర్థమైందని చొక్కాలు చింపుకోకపోతే ఇంటి దగ్గర మామతో కొరడా దెబ్బలు ఉంటాయని, ప్రజల కోసం కొన్ని కొరడా దెబ్బలు తినాలని, మరీ మామకు అంత విశ్వాసం చూపాల్సిన అవసరం లేదని సిఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.ఫార్ములా ఈ-కార్ రేసింగ్ పై శాసనసభలో చర్చ చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ సభ్యులు గందరగోళం సృష్టించారు. స్పీకర్ పోడియంలోకి కూడా దూసుకుపోయారు.

ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... అసెంబ్లీలో ఫార్ములా ఈ-కార్ రేసింగ్ పై చర్చించాలని ఇంతకాలం కేటీఆర్ ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. ఈ-కార్ రేసింగ్ ప్రతినిధులు తనను కలిశారని... రూ. 600 కోట్ల పెండింగ్ నిధులు రావాల్సి ఉందని... వాటిని ఇవ్వాలని అడిగారని రేవంత్ చెప్పారు. మీరు ఓకే అంటే మరోసారి రేసింగ్ నిర్వహిస్తామని చెప్పారని తెలిపారు. ఎఫ్ఈవో ప్రతినిధులు తనను కలిసిన తర్వాతే తనకు ఈ విషయం తెలిసిందని చెప్పారు. కార్ రేస్ నిర్వాహకులతో కేటీఆర్ కుదుర్చుకున్న ఒప్పందం రూ. 600 కోట్ల విలువైనదని రేవంత్ అన్నారు. పెండింగ్ డబ్బుల కోసం నిర్వాహకులు తన వద్దకు వచ్చినప్పుడే ఆ విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. తాను జాగ్రత్త పడటం వల్ల రూ. 450 కోట్లు మిగిలాయని అన్నారు. ఈ విషయంపై ఏసీబీ విచారణ జరుగుతోందని అన్నారు. కేటీఆర్ వేసిన పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరుగుతోందని... అందువల్ల తాను ఎక్కువ మాట్లాడడంలేదని చెప్పారు.

# ఆకస్మిక తనిఖీలు చేస్తా!: సీఎం చంద్రబాబు

రావాలని చూస్తున్నాము. సైలోస్ సిస్టమ్ అందుబాటులోకి వస్తే రైతులు కావాల్సిన సమయంలో పంటను అమ్ముకునే అవకాశం ఉంటుంది. దీంతో నిల్వ పెట్టిన ధాన్యానికి ఎక్కువ రేటు వస్తుంది. ఎంటీయూ 1262 గత ఏడాది కృష్ణా జిల్లాలో 3,582 మెట్రిక్ టన్నులు దిగుబడి ఇస్తే.. ఈ ఏడాది 32,859 మెట్రిక్ టన్నులు దిగుబడిని ఇచ్చింది. ఇతర జిల్లాల్లోనూ ఈ పంట దిగుబడి ఎక్కువగా ఉంది... అని చంద్రబాబు వివరించారు.ఏపీ సీఎం చంద్రబాబు నేడు పలువురు మంత్రులతో కలిసి ఉమ్మడి కృష్ణా జిల్లాలో పర్యటించారు. గంగూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు.

రైతుల ఖర్చు తగ్గించాలి, ఆదాయం పెంచాలి అనేదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఏ సీజన్ లో, ఎలాంటి పరిస్థితుల్లో ఎలాంటి పంటలు వేస్తే లాభదాయకంగా ఉంటుందో రైతులకు వివరిస్తామని అన్నారు. ముఖ్యంగా, పంట చేతికొచ్చాక మార్కెటింగ్ ఎలా చేసుకోవాలో రైతులకు అవగాహన కలిగిస్తామని చెప్పారు. ధాన్యానికి సంబంధించి తేమ శాతం, ఇతరత్రా అంశాల్లో కచ్చితత్వం ఉండడం అవసరమని చంద్రబాబు స్పష్టం చేశారు. గోనె సంచుల పంపిణీలో రైస్ మిల్లులు పొరపాట్లు చేస్తున్నాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో, 5 కోట్ల గోనె సంచులు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గతంలో మార్కెట్ కమిటీల్లో డ్రైయర్లు ఏర్పాటు చేశామని, తేమ ఎక్కువగా ఉన్న చోట్ల డ్రైయర్లు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. 1,713 రైస్ మిల్లులకు గాను 394 మిల్లుల్లో మాత్రమే డ్రైయర్లు ఉన్నాయని వివరించారు. ధాన్యం నిల్వ చేసుకునేందుకు రైతుకు అవకాశం ఉండాలని భావిస్తున్నామని తెలిపారు.

హార్వెస్టర్ యంత్రాలు వచ్చాక రైతులు సంతోషంగా ఉన్నారని, ఎక్కువ దిగుబడికి కారణాలేంటి అనే అంశాలు పరిశీలిస్తున్నామని చెప్పారు. ఇటీవల డ్రోన్ల ద్వారా పురుగుమందుల పిచికారీ ఎక్కువవుతోందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పంట పొలాల్లో నీరు నిల్వ లేకుండా అధికారులు పర్యవేక్షిస్తుండాలని సూచించారు.గతేడాది కంటే ఈ ఏడాది, ఈ సమయానికి 40 శాతం ఎక్కువగా ధాన్యం కొనుగోళ్లు జరిగాయని చంద్రబాబు వెల్లడించారు. ఇప్పటికే 3.20 లక్షల మంది రైతుల నుంచి 21.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, రైతులకు 48 గంటల కంటే ముందే ధాన్యం డబ్బులు చెల్లిస్తున్నామని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా గంగూరులోని రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు, ధాన్యం సేకరణను సీఎం చంద్రబాబు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. రైతు సేవా కేంద్రాల్లో ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించారు. ధాన్యం సేకరణలో ఎక్కడా తప్పు జరగడానికి వీల్లేదని అధికారులకు స్పష్టం చేశారు.అన్నదాతలకు మరిన్ని ప్రయోజనాలు కల్పించేందుకు ఏం చేయాలనే అంశంపై సీఎం రైతులతో మాట్లాడి% వారి సూచనలు తీసుకున్నారు. ఇక గతేడాది కంటే ఈ ఏడాది పంటలు అధికంగా పండాయని, మిషన్ హార్వెస్టింగ్‌తో ఎకరాకు ఐదు, ఆరు వేలు కలిసి వచ్చిందని రైతులు చెప్పారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ "అన్నదాతకు అన్ని రకాలుగా అండగా ఉంటాం. సాంకేతికతను చేరువ చేసి రైతులకు సాగు ఖర్చులు తగ్గిస్తాం. ఆధునిక వ్యవసాయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అన్నదాతను అగ్రస్థానంలో నిలుపుతాం. ఈ సీజన్ లో ధాన్యం సేకరణ విధానాలు మార్చి, నిబంధనలు సరళతరం చేసి ఖరీఫ్ లో ఇప్పటివరకు 19 లక్షల 90 వేల 945 మెట్రిక్ టన్నుల ధాన్య సేకరణ జరిపాం. 3 లక్షల మంది రైతులకు రూ. 4,584 కోట్ల ధాన్యం కొనుగోలు డబ్బును 48 గంటల్లో చెల్లించాం అని చెప్పేందుకు నేను సంతోషిస్తున్నాను."అని అన్నారు.

# హైకోర్టులో కేటీఆర్‌కు ఊరట

విషయాలు బహిర్గతమవుతాయని తెలిపారు. ప్రాథమిక విచారణ జరిగాకే కేసు నమోదైందన్నారు%ొ% రెండు నెలల క్రితం ఎం ఎ యు డి చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ ఫిర్యాదు చేశారని వివరించారు.. విచారణకు గవర్నర్ కూడా అనుమతించారని ప్రభుత్వ తరపు లాయర్ పేర్కొన్నారు. దానికి సంబంధించిన పేపర్లు ఉన్నాయా అని జడ్జ్ అడిగారు. .దర్యాప్తులో ఈ కేసులో భాగస్వామ్యులైన వాళ్ళ పేర్లు బయటకు వస్తాయని ఏజీ అన్నారు. విదేశీ కంపెనీకి ప్రజధనం బదిలీ అయ్యిందని తెలిపారు.. ఈ ఏడాది నిర్వహించాలనుకున్న ఫార్ములా ఈ కార్ రేసింగ్ కోసమే చెల్లింపులు జరిగాయని ఏజీ తెలిపారు. ఇది అత్యవసర పిటిషన్ విచారణ కాదని ఏజీ పేర్కొన్నారు.ఎఫ్ ఈ వో కు డబ్బుల చెల్లింపులో అక్రమాలు జరిగాయన్నారు.. హెచ్ఎండీఏ ఇందులో భాగస్వామి కాకున్నా 55 కోట్లు చెల్లించిందన్నారు. ఇందులో కేటీఆర్‌కు ఎలాంటి లబ్ది చేకూరిందని ఏజీని న్యాయమూర్తి ప్రశ్నించారు. ఎవరెవరికి ఎలాంటి లబ్ది చేకూరిందనేది దర్యాప్తులో తేలుతుందని ఏజీ తెలిపారు.కాగా ఈ కేసులో కేటీఆర్ తరపు న్యాయవాది సుందరం వాదనలు వినిపిస్తూ, అవినీతి నిరోధక చట్టం కింద కేటీఆర్‌పై పలు సెక్షన్లు నమోదు చేశారని తెలిపారు. ఈ సెక్షన్లు ఈ కేసు కింద వర్తించవని అన్నారు. గత ఏడాది సీజన్ 9 కార్ రేసింగ్ నిర్వహించారని తెలిపారు. ఈ కార్ రేసింగ్ నిర్వహించడానికి 2022 అక్టోబర్ 25నే ఒప్పందం జరిగిందని చెప్పారు. సీజన్ 9లో రూ.110 కోట్ల లాభం వచ్చిందని వివరించారు. సీజన్ 10 కోసం ఓ సంస్థ తప్పుకుందని తెలిపారు. దీంతో ప్రభుత్వం ప్రమోటర్‌గా ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. పాత ఒప్పందానికి కొనసాగింపుగా ఈ కొత్త ఒప్పందం జరిగిందని స్పష్టం చేశారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని కేటీఆర్ తరఫు న్యాయవాది సుందరం తెలిపారు. ప్రొసీజర్ పాటించలేదని అనడం సరైనది కాదని అన్నారు. 14 నెలల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారని న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. కనీసం ప్రాథమిక విచారణ చేయకుండానే కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. కేవలం రాజకీయ కుట్రలో భాగంగానే కేసు నమోదు చేశారని అన్నారు. ఈ కేసులో ఎన్నో తప్పులు కనిపిస్తున్నాయని చెప్పారు. అవినీతి నిరోధక చట్టంలోని 13(1)(%ఝ%) సెక్షన్ దీనికి వర్తించదని తెలిపారు.ఫార్ములా ఈ కార్ రేసింగ్‌లో స్పాన్సర్ వెనక్కి జరిగినప్పుడు ఈవెంట్ నిర్వహించకపోతే హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దిబ్బతింటుందని ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు. 2024లో కచ్చితంగా ఈ కార్ రేసింగ్ నిర్వహించాలనే ఈ చెల్లింపులు జరిగాయని తెలిపారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్‌తో హైదరాబాద్‌కు ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.700 కోట్ల లాభం వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎఫ్ ఈ వో కు మిగతా డబ్బులు చెల్లించేందుకు నిరాకరించిందని అన్నారు. 2023 అక్టోబర్‌లో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారమే ఎఫ్ ఈ వో కు చెల్లించారని చెప్పారు. అగ్రిమెంట్ ప్రకారం చెల్లింపులు చేస్తే ఉల్లంఘన ఎలా అవుతుందని ప్రశ్నించారు. 13(1)ఎ, 409 అనే సెక్షన్లు ఈ కేసుకు వర్తించవని స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్‌లో అక్రమాలు జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తు లేదని తెలిపారు. 18న ఫిర్యాదు చేస్తే 19వ తేదీన ఎఫ్ఐఆర్ నమోదు చేశారని చెప్పారు. ఎలాంటి ప్రాథమిక దర్యాప్తు చేయకుండానే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని అన్నారు.ప్రాథమిక దర్యాప్తు జరపకుండానే కేసు రిజిస్టర్ చేయడం చట్ట విరుద్ధమని సుందరం అన్నారు. అఫెన్స్ జరిగిందని తెలిశాక మూడు నెలల లోపు కేసు రిజిస్టర్ చేయాల్సి ఉంటుందని కానీ.. 11 నెలల తర్వాత కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. లలితా కుమారి వర్సెస్ యూపీ కేసులో సుప్రీంకోర్టు ఆర్డర్‌ను కేటీఆర్ న్యాయవాది ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఫార్ములా ఈ రేస్ అగ్రిమెంట్ జరిగిన 14 నెలల తర్వాతే కేసు పెట్టారని చెప్పారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగితే ఎన్నికల కమిషన్ పరిశీలించాలి.. కానీ ఈ కేసుతో ఏసీబీకి ఏంటి సంబంధమని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేస్ కోసం నిర్వాహకులకు నిధులు చెల్లిస్తే కేటీఆర్‌పై ఎందుకు కేసు పెట్టారని నిలదీశారు. కేటీఆర్ ఎక్కడ లబ్ధి పొందారని అడిగారు.పీసీ యాక్ట్‌లో డబ్బులు ఎవరికి వెళ్తాయో వాళ్లనే నిందితులుగా చేర్చాలని న్యాయవాది సుందరం అన్నారు. కానీ ఇక్కడ %ఖీజూ% సంస్థకు డబ్బులు చేరాయని.. ఆ సంస్థను మాత్రం అసలు నిందితుల జాబితాలోనే చేర్చలేదని చెప్పారు. ఇది కరప్షన్ కేసు ఎలా అవుతుందని ప్రశ్నించారు. పీసీ యాక్ట్ 13(1) ఎలా వర్తిస్తుందని అడిగారు. గత ప్రభుత్వంలో కేటీఆర్ మంత్రిగా పనిచేశారని చెప్పారు. రాజకీయ కక్షతోనే కేటీఆర్‌పై కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ క్లాజ్ ఉన్నప్పుడు క్రిమినల్ కేసు పెట్టాల్సిన అవసరం లేదని వివరించారు. ఈ వ్యవహారంలో కేటీఆర్‌కు ఒక్క రూపాయి కూడా అందలేదని చెప్పారు. అయినప్పటికీ కేటీఆర్‌ను ఏ1గా చేర్చారని తెలిపారు.

రాజకీయ కక్షతోనే కేసు పెట్టారు కాబట్టి.. స్టే ఇవ్వాలని కోరారు. ఇరు వైపులా వాదనలు విన్న న్యాయస్థానం కేటీఆర్‌ను ఈ నెల 30 వరకు అరెస్ట్ చేయొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఏసీబీ దర్యాప్తు మాత్రం కొనసాగించవచ్చని తెలిపింది. తదుపరి విచారణను ఈ నెల 27వ తేదికి వాయిదా వేసింది.మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు మరో షాక్ తగిలింది. ఫార్ములా ఈ రేస్ కేసులో ఏసీబీ కెటిఆర్ పై కేసు నమోద చేయగా.. తాజాగా ఈడీ కూడా కేసు నమోదు చేసింది.శుక్రవారం కెటిఆర్ పై నమోదైన కేసు వివరాలను తమకు అందజేయాలని హైదరాబాద్ ఇడి జాయింట్ డైరెక్టర్ రోహిత్ ఆనంద్, ఎసిబికి లేఖ రాశారు. ఎఫ్ఐఆర్ కాపీతో పాటుగా హెచ్ఎండిఎ సంస్థ అకౌంట్ నుంచి ఎంత మొత్తం నిధులను బదిలీ చేశారని పూర్తి వివరాలు కూడా కావాలని ఆయన పేర్కొన్నారు.

ముఖ్యంగా ఈ నగదు బదిలీకి సంబంధించి ఏ ఏ తేదీలలో ట్రాన్సాక్షన్స్ జరిగాయో పంపాలని ఆయన లేఖలో ప్రస్తావించారు. ఇక ఇదే సమయంలో మున్సి పల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ ఫిర్యాదు కాపీని కూడా తమకు పంపాలని ఇడి జాయింట్ డైరెక్టర్ ఎసిబి డిజికి రాసిన లేఖలో పేర్కొన్నారు. తాజాగా ఈ కేసుపై వివరాలు అందుకున్న ఈడీ.. కెటిఆర్, అరవింద్ కుమార్, బిఎల్ఎన్ రెడ్డిలపై కేసు నమోదు చేసింది.

# జైపూర్ అజ్మీర్ హైవేలో రోడ్డు ప్రమాదం..8 మంది మృతి

జైపూర్‌అజ్మీర్ హైవేలో శుక్రవారం ఓ ఎల్‌పిజి ట్యాంకర్ , మరో ట్రక్కును ఢీకొనగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ రోడ్డు ప్రమాదంలో కనీసం ఎనిమిది మంది చనిపోగా, 35 మందికి గాయాలయ్యాయి. ఇంకా అక్కడ దాదాపు 40 వాహనాలు తగులబడ్డాయి.గాయపడిన వారిని జైపూర్‌లోని ఎస్ఎంఎస్ హాస్పిటల్‌కు తరలించారు.గాయపడిన 35 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉందని రాజస్థాన్ ఆరోగ్య శాఖ మంత్రి గజేంద్ర సింగ్ ఖిమ్సర్ తెలిపారు. జైపూర్ పోలీస్ కమిషనర్ బిజూ జార్జ్ జోసఫ్ ఇతర డిపార్ట్‌మెంట్ అధికారులతో ఘటనాస్థలికి చేరుకున్నారు. ట్యాంకర్, ట్రక్కును ఢీకొన్నప్పుడు ఎల్‌పిజి ట్యాంకర్ ఔట్‌లెట్ నాజిల్ ధ్వంసమై, గ్యాస్ లీకయిందని, తద్వారా మంటలు చెలరేగాయని ఆయన తెలిపారు. ఓ పాఠశాల ముందు తెల్లవారు జామున 5.45 గంటలకు ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. అప్పటికి ఇంకా చీకటి ఉంది. గాయపడిన వారిని 25 అంబులెన్స్‌లో ఎస్ఎంఎస్ హాస్పిటల్‌కు తరలించినట్లు, ప్రమాదంలో ఎనిమిది చనిపోయినట్లు ఎస్ఎంఎస్ హాస్పిటల్ ప్రిన్సిపాల్ డాక్టర్ దీపక్ మహేశ్వరి తెలిపారు.రాజస్థాన్ ప్రభుత్వం చనిపోయినవారికి రూ. 5 లక్షలు, గాయపడిన వారికి లక్ష రూపాయల ఆర్థిక సాయం ప్రకటించింది. ఈ దుర్ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రాజస్థాన్ గవర్నర్ హరిభావు బగాడే, ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ బాధను వ్యక్తం చేశారు. కాగా



చనిపోయిన వారి సంబంధీకులకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు ప్రకటిస్తూ ప్రధాని మోడీ ట్వీట్ పోస్ట్ పెట్టారు.ముఖ్యమంత్రి శర్మ, ఖీంసర్ ప్రమాద వార్త తెలియగానే హాస్పిటల్ కు వెళ్లి అడ్మినిస్ట్రేటర్లు , డాక్టర్లతో మాట్లాడారు. తగిన వైద్యం అందించాలని ఆదేశించారు. రాజస్థాన్ ఉపముఖ్యమంత్రి ప్రేమ్ చంద్ బైరవ రాష్ట్ర హోం మంత్రి జవహర్ సింగ్ బెధం కూడా ఘటనాస్థలికి చేరుకుని వివరాలు కనుక్కున్నారు. ఈ ఘటనలో హైవేలో ఉన్న పైప్ ఫ్యాక్టరీ ధ్వంసం అయింది. అగ్నిమాపక దళం, అంబులెన్సులు అక్కడ ఉన్నప్పటికీ ఘటనాస్థలికి సకాలంలో చేరుకోడానికి ఇబ్బంది ఏర్పడింది. కాగా జైపూర్ పోలీసులు సమాచారం కోసం హెల్ప్‌లైన్ ఫోన్ నంబర్లు 9166347551, 8764688431, 7300363636 ఇచ్చారు.

# డోలీ మోతలకు ఇక మన్యం దూరం రోడ్ల నిర్మాణంతో గిరిజనుల కొత్త ప్రయాణం - పవన్ కల్యాణ్

గిరిజన తల్లులకు చెబుతున్నా.. వళ్లు వంచి పని చేస్తాను. అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.వాతావరణం అనుకూలించక పోయినా%ొ% చిరుజల్లులు తడిపేస్తున్నా.. మన్యంలో డోలీ మోతల కాలం చెల్లాలనే లక్ష్యంతో పవన్ మన్యంలో అడుగుపెట్టారు. కొండలు, గుట్టలను లెక్క చేయలేదు. సాలూరు నియోజకవర్గం, మక్కువ మండలం, పనసభద్ర పంచాయతీలో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇకపై గిరిజన గ్రామాల్లో డోలీల బాధలు ఉండకూడదు అనే లక్ష్యంతో 55 గిరిజన ప్రాంతాలను కలిపేలా రూ.36.71 కోట్ల వ్యయంతో, 39.32 కి.మీ మేర రహదారుల నిర్మాణం పునాది వేశారు. ఈ రోడ్ల నిర్మాణం పూర్తి కాగానే , 3,782 మంది గిరిజనుల డోలీ కష్టాలు తీరుతాయి.ఔను ఇన్ని దశాబ్దాలు బాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్న ఈ ప్రాంతాల్లో, గత 3 ఏళ్లలో దాదాపు 21 డోలి మోతలు జరిగాయి. ఇక పవన్ గిరిజనలు పడే వ్యథను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన గిరిజనులతో మాట్లాడుతూ, ఏటా రూ.50కోట్ల బడ్జెట్తో మన్యంలోని రోడ్లను అనుసంధానం చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. పాడేరు, రంపచోడరం. అన్ని ప్రాంతాలను అనుసంధానం చేయటానికి రూ. 350 కోట్లు తో ప్రతిపాదన తీసుకువచ్చామని వివరించారు. అన్ని పనులు చేస్తాం, మీ సహకారం కావాలి. ఈ విజయనగరం జిల్లా చూస్తుంటే, అడవుల్లో ఇంత సుందర ప్రాంతంలో పుట్టిన మీరు అదృష్టవంతులు. మిమ్మల్ని చూసి అసూయ కలిగింది. మీకు బడి కావాలి. ముందు చదువు. తరువాత భగవంతుడు గుర్తుకు వస్తాడు. అప్పుడే గుడి. నిరంతరం మీకు అందుబాటులో ఉంటాను. వర్షంలో తడుస్తున్నారు. రోడ్డులేక బాధ పడుతున్నారు. మీరు పడిన బాధను స్వయంగా తెలుసుకున్నాను. మీకోసం పని చేసే సమూహాన్ని గెలి పించారు. ఐ లవ్ యూ టూ. మీకు చెప్పినంత ఐలవ్ యూ నా బిడ్డలుకు చెప్పలేదు, అని పవన్ కళ్యాణ్ అనగానే యువత కేరింతలు కొట్టారు. అధికారం ఉన్నా లేకపోయినా మీ ప్రేమ కు రుణగ్రస్తుడిని. అందుకే భగవంతుడిని ప్రార్థించాను, . దారిలో వస్తూ కష్టాలు తీర్చే శక్తి ఇవ్వండి అని సవర పూలమాంబ తల్లిని అడిగా అని పవన్ కళ్యాణ్ అన్నారు.

# పేదరికం లేని సమాజమే చంద్రబాబు లక్ష్యం.. భువనేశ్వరి



కుప్పం: గత ప్రభుత్వం వారి జేబులు నింపుకోవడానికి ప్రజల జీవితాలతో చెలగాటమాడిందని, అభివృద్ధి అన్నమాట వినపడకుండా అరాచకం సృష్టించారని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. పేదరికం లేని సమాజం చంద్రబాబు కల అని ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నదే ఆయన కోరిక అని అన్నారు. 2వ రోజు కుప్పం పర్యటనలో భాగంగా కుప్పం మండలం వాన గుట్టపల్లి గ్రామంలో భువనేశ్వరి పర్యటించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళలతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. డ్వాక్రా ఏర్పాటుతో మహిళలకు ఆర్థిక భరోసా ఇస్తూ మహిళలు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను చంద్రబాబు ప్రత్యక్షంగా చూశారని, డబ్బు కోసం ఆడబిడ్డలు కష్టపడకూడదు, ఎవరిపైనా ఆధారపడకూడదనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశారని ఆమె తెలిపారు. ఒకప్పుడు వందా, రెండు వందల కోసం తండ్రిపైనో, భర్తపైనో ఆధారపడిన మహిళలు నేడు నేరుగా బ్యాంకుకు వెళ్లి లక్షల రూపాయల లావాదేవీలు నడుపుతున్నారంటే అందుకు చంద్రబాబు తెచ్చిన డ్వాక్రా సంఘాలే కారణమని ఆమె అన్నారు. నేను కోరుకునేది ఒక్కటే మహిళలు ఆర్థికంగా బలోపేతంగా ఉండాలి, తాము సంపాదించిన డబ్బును ఖర్చు చేసుకునే హక్కు వారికే ఉంటుందన్నారు. మహిళలు ఆనందంగా ఉంటే ఆ కుటుంబం కూడా సంతోషంగా ఉన్నట్టేనని ఆమె అన్నారు.%రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడూ కుప్పం గురించే మాట్లాడుతూ ఉంటారని, నన్ను గెలిపించి ఇంతవాణ్ణి చేసిన కుప్పం ప్రజల రుణం తీర్చుకోలేను అంటుంటారని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి తెలిపారు. దురదృష్టవశాత్తు గత ఐదేళ్లూ కుప్పం నియోజకవర్గం అభివృద్ధికి దూరమైందని, రాబోయే ఐదేళ్లలో కుప్పం అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలవబోతోందని తెలిపారు. కుప్పం ను మోడల్ మునిసిపాలిటీగా తీర్చిదిద్దాలనే చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా 'కడా' అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందని నారా భువనేశ్వరి తెలిపారు. ఇందులో భాగంగా అభివృద్ధి పనులకు మొదటి విడతగా రూ.45కోట్ల రూపాయలను ప్రభుత్వం త్వరలో విడుదల చేయనుందని ఆమె అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో డ్రైనేజ్ నిర్మాణం కోసం రూ.110 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రహదారుల నిర్మాణం, గ్రామీణులకు మెరుగైన వైద్యం అందించడంలో భాగంగా ఏరియా ఆస్పత్రుల మరమ్మతుల కోసం రూ.1కోటి 40 లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.కుప్పం మున్సిపాలిటీలో సుమారు వెయ్యి లైట్లు కొనుగోలు చేసి వీధి దీపాలను అమర్చారని, పేదల ఆకలి తీర్చేందుకు కుప్పంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు జరిగిందన్నారు. వచ్చే ఏడాది జూలై నాటికి హంద్రినీవా పూర్తయితే అందరికీ నీటి కష్టాలు తీరుతాయన్నారు. అలాగే కుప్పంలో ఎలీవ్ ఏర్పాటు కాబోతోంది. దీని వల్ల మహిళలకు ఉపాధి లభిచడంతో పాటు వారే నలుగురికి ఉపాధి కల్పించే పరిస్థితులు వస్తాయన్నారు.వానగుట్టపల్లి నుంచి ఇక వలసలు ఉండవని, ఈ గ్రామంలో 45 పొదుపు సంఘాలు ఉన్నాయని చెప్పగానే నాకు సంతోషం అనిపించిందని ఆమె పేర్కొన్నారు. మీరు ఆర్థికంగా బలోపేతం కావడానికి, స్వయం ఉపాధి పొందేందుకు అన్ని విధాలా సహకరిస్తామన్నారు. వానగుట్టపల్లి గ్రామస్థులు నారా భువనేశ్వరికి ఘనస్వాగతం పలికారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మన కుప్పం-మన చంద్రన్న బల్లపై కూర్చోబెట్టారు. గత ఐదేళ్లుగా తాము ఎదుర్కొన్న ఇబ్బందులను, ప్రస్తుతం గ్రామంలో కావాల్సిన అభివృద్ధి పనుల గురించి భువనేశ్వరికి వివరించారు. సమస్యలన్నింటినీ ముఖ్యమంత్ర చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భువనేశ్వరి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్, తెదేపా శ్రేణులు పాల్గొన్నారు.

# పడవ బోల్తా..8 మంది మృతి

గ్రీకులోని రోడ్స్ ద్వీపం సమీపంలో శుక్రవారం ఉదయం వలసదారులతో వెళ్తున్న స్పీడ్ బోట్ బోల్తా



కొట్టింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మరణించారని, 18 మందిని కాపాడామని గ్రీకు అధికారులు తెలిపారు. గస్తీ నౌకను తప్పించుకోడానికి ఆ స్పీడ్ బోట్‌ను ప్రమాదకరంగా నడిపారని, దాంతో వలసదారులు సముద్రంలో పడిపోయారని, వారిలో పద్దెనిమిది మందిని రక్షించినట్లు కోస్ట్‌గార్డ్ తెలిపాడు. ద్వీపం ఈశాన్యంలోని అఫాంటౌ బీచ్ ప్రాంతంలో మూడు తీరప్రాంత గస్తీ నౌకలు,హెలికాప్టర్‌లకు చెందిన రెస్క్యూ వర్కర్లు పనిచేస్తున్నారు. ప్రయాణికులు ఎవరైనా గల్లంతయ్యారా అన్నది తెలియడం లేదని అధికారులు తెలిపారు. మునిగిపోక బయటపడిన ఎనిమిది మందిని హాస్పిటల్‌లో చేర్చినట్లు స్థానిక అధికారులు ప్రభుత్వ టెలివిజన్‌లో తెలిపారు.వారి పరిస్థితి క్లిష్టంగా ఉందని కూడా వారు పేర్కొన్నారు. రోడ్స్ ద్వీపం గ్రీకులోని ఓ పెద్ద ద్వీపం.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
శనివారం 21 డిసెంబర్ 2024

# ముఖ్యమంత్రికి పలు సమస్యలపై ఫిర్యాదు



**-పేరుకే బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గం.**

**- దేశ స్వాతంత్రం నుండి నోచుకోని బాల్కొండ బస్టాండ్.**

**నిజామాబాద్ (మన వెలుగు) డిసెంబర్ 20** : నిజామాబాద్ జిల్లా బాల్కొండ పేరుకే అసెంబ్లీ నియోజక వర్గం బాల్కొండ.ఈ నియోజక వర్గం నుండి యోదాను యోధులైన అన్ని పార్టీల నాయకులు ఏం.యెల్.ఏ లుగా గెలుపొంది రాష్ట్రం మంత్రి వర్గంలో ఉన్నత పదవులు పొందిన వారైనా ఆర్గుల రాజారామ్ (రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి), ఆయన సతీమణి సుశీల రాజారామ్,(కాంగ్రేస్) గడ్డం మధుసూదన్ రెడ్డి (టి.డి.పి) కె.ఆర్.సురేష్ రెడ్డి (కాంగ్రెస్) రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ మంచి హెూదాలో ప్రభుత్వంలో పనిచేశారు.ప్రస్తుతం బాల్కొండ ఏం.ఎల్.ఏ గా ప్రశాంత్ రెడ్డి కొనసాగుతూ గత ప్రభుత్వంలో రోడ్లు భవనాలు శాఖ మంత్రిగా పని చేసారు.దేశ స్వతంత్రం నుండి బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గమే కానీ బాల్కొండలో ఇంతవరకు బస్టాండ్,సమీకృత మార్కెట్ యార్డు లేదు.పై వన్ని అను కూలంగా ఆన్న "నకాష్" గల్లి గుట్ట వెంబడి ప్రభుత్వా భూములు ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చారు కానీ ఈ విషయం గురించి ఏ పార్టీ నాయకులు పట్టించు కోవడం లేదని అల్ల కొండ ఖిల్లా పరిరక్షణ సమితి కార్యనిర్వహక అద్యక్షులు బిఆర్ నర్సిం గ్ రావు శుక్రవారం ముఖ్య మంత్రికి సమర్పించిన వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.అలాగే దేశ స్వతంత్రం నుండి బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గమే కానీ బాల్కొండలో ఇంతవరకు బస్టాండ్ లేదని,ప్రజలు ప్రయాణికులు బస్సుల కోసం జాతీయ రహదారి పైనే నిల్చుండి బస్సుల కొరకు గంటల తరబడి వేచి చూడవలసిందే నని నర్సింగ్ రావు అవేదన వ్యక్తం చేశారు.పూర్వంపు కాంగ్రెస్ ప్రభుత్వం బాల్కొండ ఏం.యెల్.ఏ, కె.ఆర్.సురేష్ రెడ్డి హయంలో, 25-02-1991(33 సంవచ్చా రాల క్రితం) మాజి రోడ్లు భవనాలు శాఖ మంత్రి ఏస్.సంతోష్ రెడ్డి బస్ స్టాండ్ ప్రారంభించిన నాటి నుండి ఇప్పటివరకు బస్టాండ్ లోకి బస్సులు రాకపోకలు జరగక పోవడంతో బస్టాండ్ పశువుల కొట్టంగా,రాత్రుల్లో విటులకు, ప్రేమికుల మంచి అనువుగా మారింది.ఇదిలా ఉండగా ప్రస్తుతము నిజామాబాద్ ఆర్మూర్, హైదరాబాద్ నుండి వచ్చిన బస్సులు జాతీయ రహదారిపైనే ప్రయాణికులని దించేసి వెళ్తూ ఉంటారు,అలాగే ఆదిలాబాద్ నిర్మల్ ప్రాంతాల నుండి ప్రాంతాల నుండి వచ్చిన బస్సులు ప్రయాణికులను కూడా ఇదే జాతీయ రహదారిపై దించేసి వెళుతూ ఉంటాయి.కానీ ప్రయా ణికులు కూర్చోవడానికి ఎలాంటి షెల్టర్ గాని లేదు.దూర ప్రాంతా లకు వెళ్లే ప్రయాణికు లు,గర్భిణీ స్త్రీలు, వృద్ధులు,చాలా ఇబ్బందులకు గిరౌతున్నారని ఆయన వివరించారు.తెలంగాణ ముఖ్య మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని నిజామాబాద్ హైదరాబాద్ ఆర్మూర్ నుండి వచ్చే బస్సులు బాల్కొండ నెహ్రు నగర్ బైపాస్ "బ్రిడ్జి పైనుండి కాకుండా నేషనల్ హైవే అథారిటీ వారు నిర్మించిన "సబ్ వే" రోడ్డు ద్వారా నెహ్రూ నగర్ బ్రిడ్జి వద్ద బస్సులు ఆపి ప్రయాణికుల్ని దించి వేస్తే ఎన్టీఆర్ నగర్ నెహ్రూ నగర్ బాల్కొండ ప్రజలకు ఎంతో ఉపయో గకరంగా ఉంటుంది.అలాగే అదిలాబాద్, నిర్మల్ నుండి బాల్కొండ కు వచ్చే బస్సులు1991లో (33 సంవచ్చా రాల క్రితం) లో నిర్మించిన బస్టాండ్ ముందు ముందు ప్రయాణికులు దించేస్తే చాలా అనుకూలంగా ఉంటుందని కావున ముఖ్య మంత్రి ఆర్.టీ.సీ ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చెయ్యాలని బాల్కొండ ప్రజలు పౌరులు కోరుచున్నారని నర్సింగ్ రావు ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేసారు.

# అంధులలో వెలుగు నింపుతున్న ఎల్వి ప్రసాద్





## మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్

**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 20 :**సంపూర్ణ అంధత్వాన్ని నిర్మూలించి అంధుల్లో వెలుగును ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి నింపుతుందని ముధోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ అన్నారు. మండల కేంద్రమైన ముధోల్ లోని బోస్లే గోపాల్ రావు పటేల్ కంటి ఆసుపత్రిలో 28వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 28 సంవత్సరాల నుండి గ్రామీణ ప్రాంతాల్లో అంధత్వ నిర్మూలనకు విశేషంగా కృషి చేస్తుందని వెల్లడించారు. ఇప్పటివరకు 741,824ల మంది రోగులకు ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించగా 90151 మందికి శస్త్ర చికిత్సలు నిర్వహించారన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రతి ఒక్కరికి సమగ్ర కంటి వైద్య పరీక్షలు నిర్వహించిందని పేర్కొన్నారు. ఆసియాలోనే భోస్లే గోపాల్ రావు పటేల్ కంటి ఆసుపత్రి ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవడం అభినందనీయమన్నారు. కంటి వైద్య చికిత్సతో పాటు అంధత్వంతో బాధపడే వారిని జీవితంలో నిల దక్కుకునే విధంగా ప్రత్యేకంగా కృషి చేస్తున్నారన్నారు. ప్రధాన పట్టణాలకు దీటుగా స్థానికంగానే అన్ని రకాల కంటి వ్యాధులకు చికిత్స నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. పేదలకు ఉచిత వైద్య పరీక్షలతో పాటు శస్త్ర చికిత్సలను సైతం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగికి బహుమతిని అందించి కేక్ కట్ చేశారు. విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్వీపి ఇంచార్జ్ రాజశేఖర్, డాక్టర్ వివేక్, ప్రవీన్ దవే, డా. ధావే తరుజన్ , డాక్టర్ శ్రావ్య రెడ్డి, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ రోహన్, డాక్టర్ గౌరీ, డాక్టర్ కేసరి, పర్యవేక్షకులు సందీప్ రావు, శ్రీకాంత్, నరేష్ కుమార్, డాక్టర్ జకీన్, సాయన్న, నాగేష్, దత్తు, అక్షయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి




**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 20 :**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి ఈ డిసెంబర్ 26 నాటికి 100వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా సీపీఐ నిర్మల్ జిల్లా సమితి పిలుపు మేరకు వాడవాడలా శత జయింతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సిపిఐ నిర్మల్ జిల్లా కార్యదర్శి విలాస్ అన్నారు. శుక్రవారం ముధోల్ మండల కేంద్రంలోని నయాబాదిలోని అంబెద్కర్ చౌరస్తాలో సీపీఐ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం సిపిఐ పార్టీ మనదేశంలో పేద బడుగు బలహీన వర్గాలను చేరదీసి వారి అభ్యున్నతి కోసం కుల మత వర్గ తేడాలు లేని సమ సమాజం కోసం పోరాడుతూ సమాజంలో జమీందారులు జాగీర్దారులు గ్రామీణ ప్రాంతాలలో భూస్వామ్య పెత్తందారులు పేదలు, పేద రైతాంగంపై సాగిస్తున్న దౌర్జన్యాలపై కార్మికులు కష్టజీవులకు శ్రమకు తగ్గ ఫలితం సాధించుటకు అందరిని ఐక్యం చేసి పోరాటాలు జరిపి విజయం సాధించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదన్నారు. నీ బాంఛాన్దొర, నీ కాల్మొక్తా దొర అంటూ దొరల వద్ద జీత గాడి జీవితాన్ని అనుభవించిన బడుగు జీవులకు ధైర్యం చెప్పి బందూకులతో పోరాటాలకు సిద్ధం చేసి 10 లక్షల ఎకరాల భూములను పేద కూలీలకు రైతాంగానికి పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ దన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా సహకార్యదర్శి ఎల్లా రూపాలి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోండిబా, హమాలీలు గౌతమ్, శివాజీ, బాధర్, హైమద్, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూంమంత్రి అమీషా రాజీనామా చేయాలి



**- బహిరంగ క్షేమాపణలు చెప్పాలి**

**- మండల యువజన అంబేద్కర్ సంఘం**

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 20 :**కేంద్ర హెూం శాఖ మంత్రి అమీషా లోక్సభలో అంబేద్కర్ కు విరుద్ధంగా మాట్లాడిన పదాలను బహిరంగంగా క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని శుక్రవారం మండల అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు డిమాండ్ చేసి ఆయన దిష్టిబొమ్మని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వ్యతిరేకంగా మాట్లాడి తన స్థాయిని తగ్గించుకోవడమేనని ఇలాంటి పదాలు మరోమారు వాడితే మాల సంఘ నాయకులు వదిలిపెట్టరని మరో మారు ఇలాంటి ఘటన జరిగితే తగిన శాస్తి చేస్తామని వారు కరాకండిగా చెప్పారు. తక్షణమే తన పదాలను వినికి తీసుకొని బహిరంగంగా క్షేమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ పదవిలో ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలాంటి మాటలు మాట్లాడడం పద్ధతి కాదని ప్రపంచం మొత్తం అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తుందని ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఒక మహెూన్నత వ్యక్తిని ఇలా కించపరచడం తమను కలిసిందని అన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కొఠారి భూమన్న ఉపాధ్యక్షుడు అల్లం సతీష్ ప్రధాన కార్యదర్శి పద్మారావు కోశాధికారి అల్లం అనిల్ మహేష్ దేవరావు సాయిలు లాలూల్ల అనిల్ బాబరోళ్ల శ్రీకాంత్ లాలోల్ల గంగాధర్ పల్లె నాని తొంటుల్ల గంగాధర్ గైని సాయి పులేకర్ సాయి పల్లె నాగేష్ తొంటుల్ల సంజు లోత్రపొల్ల సుమన్ తొంటోళ్ల సాయి గైని శ్రీకాంత్ గడ్డంలో సాయి తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వాములు క్షేమంగా ప్రయాణించండి

**బైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్**




**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 20 :**కేరళలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనానికి వాహనాల్లో వెళ్లే స్వాములు క్షేమంగా ప్రయాణించాలని బైంసా ఏఎస్పి అవినాష్ కుమార్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో బై%శీ%సా కాలనీ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో వాహనాల్లో శబరి యాత్రకు వెళ్లే స్వాముల కొరకు ఉచితంగా ప్రథమ చికిత్స కిట్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల్లో శబరిమల కు వెళ్లే స్వాములు వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు తమ వద్ద ఉంచుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా వాహన చోదకులు సైతం అతివేగమే ప్రమాదానికి కారణమైన విషయాన్ని మరవద్దని సూచించారు. రాత్రి సమయాల్లో ప్రయాణించే సమయాల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. యాత్రకు వెళ్ళే ముందు వాహనాలను కండిషన్లో ఉంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా దూర ప్రయాణం కావడంతో డ్రైవర్లు సైతం వేగంపై నియంత్రణ ఉంచుకోవాలని పేర్కొన్నారు. అయ్యప్ప సేవా సమితి సభ్యులు ప్రథమ చికిత్స కిట్లను పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఆధ్యాత్మికంతో పాటు సేవాభావం సైతం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు ఆశమొల్ల మోహన్, గురుస్వాములు శివాజీ, భూమేష్, సాయిబాబా, సర్కిల్ సిఐలు, అయ్యప్ప సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్ లో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం



**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 20 :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను మండల కేంద్రమైన ముధోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎస్సీ వర్గీకరణ, అఖిలపక్ష%శీ% ఆద్వర్యంలో దగ్ధం చేశారు.ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్మించి దేశంలో కోట్లాది మంది అణగారిన వర్గాల గొంతుగా మారి అన్నీ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన విశ్వ జ్ఞాని బాబా సాహెబ్ అంబేద్కర్ మీద ఈ దేశ నెంబర్ 2 నేత ఆని చెప్పుకునే అమిత్ షా అవమానకర రీతిలో వాక్యాలు చేయడం దురదృష్ట కరమని, వెంటనే ఆయన వాక్యాలు వెనక్కి తీసుకుని భారత జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆలాగే నిత్యం అంబేద్కర్ మీద ప్రధాని మోడీ కి ఏమైనా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే అమిత్ షా ను తన క్యాబినెట్ నుండి భర్తరఫ్ చెయ్యాలని మొదటి నుండి అంబేద్కర్ మీద ఇష్ట రీతిన మాట్లాడడం భాజపా వారికి అలవాటే ఆని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా క్షమాపణలు చెప్పని యెడల దేశ వ్యాప్తంగా భాజపాకు తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ సభ్యులు,అఖిలపక్ష నాయకులు, దళిత సంఘ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్



**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 20 :**దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని కుటుంబ సమేతంగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి చైర్మన్ మనుమడు శ్రీరామ దేవద్ర్ రెడ్డికి ఆలయ స్థానాచార్యులచే అమ్మవారి సన్నిధిలో అక్షర శ్రీకర పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి గర్భాలయంలో అర్చకులు ప్రత్యేక కుంకుమార్చన పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. వేద ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్ర ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, పోలీస్ సిబ్బంది, దేవస్థాన వైదిక పరిపాలన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన తెలంగాణ జన సమితి బంజారా నాయకుడు




**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 20 :**మండల కేంద్రమైన ముధోల్ లోని పోలీస్ స్టేషన్ ఇటీవలే నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సంజీవ్ ను ముదోల్ తెలంగాణ జన సమితి బంజారా నాయకుడు రాథోడ్ శ్రీనివాస్ మర్యాదపూర్వం కి శాలువాతో సన్మానించారు, శాంతి భద్రతత పరిరక్షణకు అన్ని రకాలుగా సహ సహకరార అందిస్తామని తెలిపారు,ఈ కార్యక్రమంలో విట్టొలి తాండ గ్రామస్తులు వెంకీ చవాన్, లాలు రాథోడ్ , శ్రీను పవార్ నాయకులు,తదితరులు,పాల్గొన్నారు.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
శనివారం 21 డిసెంబర్ 2024

# బీర్పూర్ లో సంచలనం సృష్టించిన దోపిడీ కేసులో 6 గురు నిందితులను అరెస్టు







## 5 లక్షల విలువగల 10 తులల బంగారం, 10 వేల నగదు,రెండు బొమ్మ తుపాకీలు,6 సెల్ ఫోన్ లు స్వాదినం

### మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పిఅశోక్ కుమార్

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 20 :**మున్నీసుల శ్రీనివాస్, చిప్పబత్తుల తులసయ్య , బక్కెనపల్లి అరుణ్ , యశోద శ్రీనివాస్ , సైదు సహదేవ్, రత్నం మాణిక్యం మరియు ముకునూరి కిరణ్ కుమార్ లు ఒక గ్యాంగ్ గా ఏర్పడి కొన్ని రోజుల నుండి కిరణ్ దగ్గర ఉన్న ఒక యంత్రం తో గుప్తా నిదుల కోసం వెతుకుతూ ఉండేవారు ఎక్కడ కూడా గుప్తా నిధులు దొరకకపోవ డంతో పై వారందరూ కలిసి ఎవరన్నా బాగా డబ్బులు ఉన్న వారి ఇంట్లో దోపిడి చేసి వచ్చిన డబ్బులతో జల్సా చేద్దామనుకుని ఒకరోజు తుమ్మెనల ధగ్గర గల సహదేవ్ హోటల్లో కలిసి బీర్పూర్ లో డబ్బులు, బంగారం ఉన్న ఒక సేటు కాసం ఈశ్వరయ్య ఇంట్లో తాను, అతని బార్య మాత్రమే ఉంటారు, వారు ముసలి వాళ్ళని, వాళ్ళ ఇంట్లో చొరబడి దోపిడి చేస్తే మనకు డబ్బు, బంగారు ఆభరణాలు దొరుకుతాయని పథకం వేసుకొని. ఈ నెల 13 న రాత్రి తుమ్మెనల ధగ్గర గల సహదేవ్ హోటల్లో కలుసుకొని. మంకీ క్యాప్ లు దరించి బొమ్మ తుపాకీలు పట్టుకొని కిరణ్ కుమార్, అరుణ్, తులసయ్య, మున్నేసుల శ్రీనివాస్ లు ఒక నెంబర్ లేని వైట్ కలర్ ఆక్సెస్ 125 స్కూటీ, బ్లాక్ కలర్ ఫ్యాషన్ ప్రో బైక్ ల మీద బీర్పూర్ కి వెళ్ళి అర్ధరాత్రి కాసం ఈశ్వరయ్య ఇంటి వెనకాల నుండి గోడ దూకి బాత్రూమ్ దగ్గర దాక్కొని ఉన్నారు. ఉదయం ఈశ్వర య్య బాత్రూమ్ కి వెళ్లడానికి రాగా అతనిని గట్టిగా అధిమి పట్టి బొమ్మ తుపాకితో తల మీద కొట్టి చంపుతామని బెదిరించి , ఇంట్లోకి ఈడుచుకెళ్లి ఈశ్వరయ్య, అతని బార్యను కూడా కొట్టి గుడ్డ పేగులు నోట్లో కుక్కి వారిని కట్టేశారు. వారి వొంటి మీద ఉన్న బంగారు ఆబరణాలు, ఇంట్లో ఉన్న డబ్బులు దోపిడి చేసుకొని అక్కడి నుండి ఫారెస్ట్ మార్గం ద్వారా పారిపోయు తుమ్మెనలకు చేరుకున్నారు. అప్పటికే అక్కడ సహదేవ్, రత్నం మాణిక్యంలు ఉన్నారు. దర్యాప్తులో బాగంగా జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక




పోలీసు బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది. పోలీసు విచార ణలో కొందరు నింధితులు ధర్మపురి మండలంలోని తుమ్మెనల గుట్ట దగ్గర ఉన్నారని నమ్మకమైన సమాచారం మేరకు శుక్రవారం సహదేవ్ హోటల్ దగ్గర ఆరుగురు నింధితులను అదుపులోకి తీసుకొని పంచుల సమక్షంలో విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు.పట్టుబడ్డ నిందితులు. మున్నేసుల శ్రీనివాస్ (29), చిప్ప బత్తుల తులసయ్య (60), బక్కెనపల్లి అరుణ్,యశోధా శ్రీనివాస్ (45),సైదు సహదేవ్ (57),రత్నం మాణిక్యం (40). పరారీలో ఉన్న నిందితులు.ముకునూరి కిరణ్ కుమార్,ఈ కేసును ఛేదించి నేరస్తులను పట్టుకోవడంలో పాల్గొన్న సిఐ కృష్ణారెడ్డి, ఎస్ఐలు కుమారస్వామి, సదాకర్, శ్రీదర్ రెడ్డి, దత్తాద్రి, హెడ్ కానిస్టేబుల్ గంగాధర్, కానిస్టేబుల్స్ గంగాధర్, శ్రీనివాస్, వెంకటేష్, ముత్తయ్య, సుమన్, రవి, రమేశ్ నాయక్, లింగారెడ్డి, శివ, పరమేష్, జలంధర్ మరియు టెక్నికల్ టీమ్ మహేశ్ , మల్లేశ్ లను అభినందిం చిన జిల్లా ఎస్పి అశోక్ కుమార్.

# అన్యాయం జరిగిన కార్మికులకు అండగా నిలుస్తున్న బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు




**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) డిసెంబర్ 20 :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్ నగర్ ఇండస్ట్రియల్ ఏరియా లో ఉట్ర ఫ్యాన్ కంపెనీ సుభాష్ నగర్ లో నరేష్ హెల్పర్ గ గత కొన్ని సంవత్సరల నుంచి కంపెనీలో పని చేసేవాడు.కంపెనీ యజమాన్యం నరేష్ అనే హెల్పర్ కు ఆరు నెలల వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో డ్యూటీ మానేయడం జరిగింది. మొత్తం ఆరు నెలల వేతనం 60 వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగిన యజమాన్యం నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవ డంతో విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు...వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యొక్క యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడు నరేష్ కు రావాల్సిన ఆరు నెలల వేత్తనం మొత్తం 60 వేల రూపాయలు ఇప్పించడం జరిగింది.కార్మికుడు నరేష్ మాట్లాడుతూ ఈ రోజుల్లో కూడా కార్మికులకు న్యాయం చేయడంలో ముందుండి ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా ఊరుకునే ప్రసక్తే లేదని, ప్రతి కార్మికునికి న్యాయం చేస్తున్న రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**ములుగు ప్రతినిధి (మన వెలుగు ) డిసెంబర్ 20**జిల్లా కలెక్టర్ టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించారు.ములుగు టీఎన్జీవోఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పోలు రాజు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగస్తులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలను అమలు పరచుటలో ముందంజలో ఉంచి మన జిల్లాను ప్రథమ స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలని కోరారు. ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా నేను మీ వెంట ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలు రాజు అధ్యక్షులు మాట్లాడుతూ, కలెక్టర్ కలెక్టర్ యూనియన్ కి ఈ భవనాన్ని కేటాయించినందుకు, కలెక్టర్ స్వయంగా వచ్చి ప్రారంభించినందుకు వారికి ఉద్యోగులందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ కార్యదర్శి మేడి చైతన్య మరియు టీఎన్జీవోఎస్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ షఫీ సర్కార్, కోశాధికారి భూక్యలాల్ నాయక్, కుమారస్వామి, వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రెటరీ శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ , రాంగోపాల్, సునీత, శ్రీవాణి , సరిత, జైసింత, ఆర్గనైజ్ సెక్రెటరీ,ప్రదీపు అనీల్, ప్రశాంత్, ఉదయ్ కుమార్ రెడ్డి, భూపాల్ రెడ్డి, సిహెచ్ రాజు, భాస్కర్, అనిల్ కుమార్, రమాదేవి, రవీందర్ యశ్వంత్, నాగార్జున రఘు ప్రసాద్, యుగంధర్ రెడ్డి, శ్రావ్య ఉదయ్ కుమార్ రెడ్డి ప్రశాంత్ మరియు టీఎన్జీవోస్ నాయకులు పాల్గొన్నారు.



# ఈ సంవత్సరంలో ప్రపంచ స్థాయిలో దృష్టిని ఆకర్షించిన ఇస్రో సాధించిన విజయాలు ఇవే..

మనమందరం ఈ సంవత్సరం చివరి నెలలోకి ప్రవేశించాము. దీంతో 2024కి వీడ్కోలు చెప్పే సమయం వచ్చేసింది. మరికొన్ని రోజుల్లో కొత్త సంవత్సరంలో అడుగు పెట్టనున్నాం. ఇప్పటికే కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు చాలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే ఈ ఏడాది కూడా ఇండియన్ స్పేస్ ఏజెన్సీ ఇప్పటికే అంతరిక్షంలో ఎన్నో చారిత్రాత్మక విజయాలు సాధించి భారతీయులు గర్వపడేలా చేసింది. 2024లో ఇస్రో సాధించిన విజయాలు ఏమిటి? ఏయే శాటిలైట్‌లను అంతరిక్షంలోకి విజయవంతంగా ప్రయోగించారో పూర్తి సమాచారం.భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) భారతదేశానికి గర్వకారణం. గత సంవత్సరం చంద్రయాన్ 3 విజయవంతంగా ల్యాండింగ్ చేయడంతో పాటు అనేక ముఖ్యమైన విజయాలతో ఇస్రో అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది. అయితే ఇస్రో 2024 అనేక విజయాలను సాధించింది. చంద్రయాన్ తోనే ప్రపంచాన్ని తనవైపుకి తిప్పుకున్న ఇస్రో.. తన విజయాల పరంపరను కొనసాగిస్తూ ఈ ఏడాది కూడా అనేక విషయాలను సొంతం చేసుకుంది. ఈ విజయాల కారణంగా ఇప్పటికే ప్రపంచ స్థాయిలో దృష్టిని ఆకర్షించింది. ఇస్రో ఈ ఏడాది సాధించిన విజయాల జాబితా ఏమిటంటే..2024 మొదటి రోజు ఉపగ్రహాన్ని ప్రయోగించి చరిత్ర సృష్టించడంలో భారత అంతరిక్ష సంస్థ (ఇస్రో) విజయం సాధించిందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇస్రో జనవరి 1, 2024న ని ప్రయోగించింది. అంతరిక్షంలోని బ్లాక్



హోల్స్ ద్వారా వెలువడే ఎక్స్-కిరణాల మూలాన్ని అధ్యయనం చేసే లక్ష్యంతో పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ ( రాకెట్ తన 60వ మిషన్‌లో పేలోడ్ 'ఎక్స్‌పోశాట్'తో సహా మరో 10 ఉపగ్రహాలను విజయవంతంగా అంతరిక్షంలోకి తీసుకెళ్ళింది.
2024లో ఇస్రో ఇన్‌శాట్-3డీఎస్ అనే వాతావరణ సూచన ఉపగ్రహాన్ని ప్రయోగించింది. ఉపగ్రహాలు వివిధ వాతావరణ వర్ణపట మార్గాలను ఉపయోగిస్తాయి. దీని ద్వారా భూమి ఉపరితలాన్ని, సముద్రాన్ని పరిశీలించేందుకు ప్రయత్నిస్తుంది. వివిధ డేటా సేకరణ వ్యవస్థల నుంచి వాతావరణ సంబంధిత సమాచారాన్ని సేకరించడానికి ఇది భాగస్వామ్యం చేయబడింది.ఇస్రో తన కొత్త ఉపగ్రహాన్ని 16 ఆగస్టు 2024న విజయవంతంగా ప్రయోగించింది. ఈ రాకెట్ భూ పరిశీలన కోసం వెళ్ళిన కొత్త ఉపగ్రహం మోసుకెళ్లింది. దీనితో పాటు డెమోశాట్ అనే చిన్న ఉపగ్రహాన్ని ప్రయోగించారు. ఈ రెండు ఉపగ్రహాలు విపత్తుల అంచనాను అందించే లక్ష్యంతో ప్రయోగించబడ్డాయి. భూమికి 475 కిలోమీటర్ల ఎత్తులో వృత్తాకార కక్ష్యలో తిరుగుతున్నాయి.సూర్యునిపై అధ్యయనం చేసేందుకు భారతదేశం గర్వించదగ్గ అంతరిక్ష సంస్థ ఇస్రో పంపిన ఆదిత్య-ఎల్1 అంతరిక్ష నౌక ఈ ఏడాది తన తొలి ప్రభ కక్ష్యను పూర్తి చేసింది. ఆదిత్య-1 మిషన్, లాగ్రాంజియన్ పాయింట్ వద్ద భారతదేశపు మొట్టమొదటి సౌర అబ్జర్వేటరీ గత సంవత్సరం సెప్టెంబర్ 2, 2023న ప్రారంభించబడింది.

# అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండించిన శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 20 :** పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.భారత రాజ్యాంగ నిర్మాత,దేశానికి దిశానిర్దేశం చేసిన మహానీయుడైన అంబేద్కర్ ను అమిత్ షా అవమానించారని,పార్లమెంట్ లోనే ఆయనను, ఆయన రూపుదిద్దిన రాజ్యాంగాన్ని అవమానించడం దారుణమనిరాజ్యాంగాన్ని అవమానపరిచిన అమిష గారు వెంటనే రాజీనామా చేయాలనీ పేర్కొన్నారు.భారత్ లో అంబేద్కర్ పేరు ప్రస్తావించడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తారని, కోట్లాది మంది భారత ప్రజల , అణగారిన వర్గాల ప్రజల ఆత్మగౌరవాలకు స్వచ్ఛ,సమానత్వా,హక్కులకు అంబేద్కర్ ప్రతీక అని బోరంచు శ్రీకాంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# జూనియర్ కళాశాలకు వంట సామాగ్రి అందజేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు






**బోథ్ (మన వెలుగు) డిసెంబర్ 20 :**అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో గల స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం చేపట్టిన ఒక మహత్తర కార్యక్రమం విద్యార్థులకు మధ్యాహ్నం అల్పాహారం కార్యక్రమానికి... మీడియా మిత్రుని ద్వారా వంట సామాగ్రి అవసరముందని తెలుసుకుని తమవంతుగా 20 కేజీల రెండు గంజులు, 2 డిష్ లు 2 పంజా స్పూన్ లు (పెద్దవి) అందజేసిన... ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన... ప్రభుత్వ ఉపాధ్యాయులు చౌహన్ ధర్మిరాం - సుమిత్ర దంపతులు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం దాతలను పూల బోకే శాలువాతో సన్మానించడం జరిగింది... దాతలు మాట్లాడుతూ... విద్యార్థులకు ఇంత చక్కటి అవకాశం కల్పించిన ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందానికి ధన్యవాదాలు అని... విద్యార్థులారా... మీకు ఇంత చక్కటి ప్రోత్సాహం అందిస్తున్న.. ప్రిన్సిపల్, అధ్యాపక బృందం ఇలాంటి చక్కటి మధ్యాహ్నం అల్పాహారం ఏర్పాట్లు చేస్తుండడం ఎంతో గొప్ప పని అని... మీరంతా రోజు కాలేజీకి వచ్చి.. చక్కగా చదివి చక్కటి ఉత్తీర్ణతను సాధించి కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం పేరు నిలబెట్టాలని.. ముందు ముందు కూడా మా వంతుగా ఎలాంటి సహాయానికైనా మేము సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు.. తెలంగాణ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హెచ్. సత్యనారాయణ,నల్ల ప్రభాకర్ రెడ్డి, గోవర్ధన్, రాజేశ్వర్,మిట్టపెల్లి దత్తాత్రేయ, నరేందర్, గిరీష్,భీమ్ రావ్, భాస్కర్, మహిళా లెక్చరర్స్ మాధవి, వీణ, వకుళ, సంధ్య.. మరియు ఇంటర్ ఫస్టియర్ సెకండియర్, ఒకేషనల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# వెంటాడిన విషాదం.. నాలుగేళ్ల మనవడిని బలితీసుకున్న బాల్కనీ.. 4ఏళ్లకు తాతయ్య ..

తెల్లవారుజామున 2 గంటల సమయంలో జంబలాల్ అపార్ట్ మెంట్ 8వ అంతస్తు నుంచి ఒక్కసారిగా దూకేశాడు. పెద్ద శబ్దం రావడంతో అది విన్న అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ వచ్చి చూడగా రక్తపు మడుగులో పడి ఉన్న వృద్ధుడు కనిపించాడు. వెంటనే కుటుంబ సభ్యులు,అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న వైద్యులు అప్పటికే కటోథియా మృతి చెందినట్లు నిర్ధారించారు.సాధారణంగానే మన అందరి ఇళ్లలోనూ మనవడు, మనవరాలు అంటే అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలకు ఎనలేని ప్రేమ, అనురాగం. ఇక తాతా మనవడి మధ్య అనురాగం వెలకట్టలేనిది. మనవడితో పాటు ఆ తాతయ్య కూడా చిన్నపిల్లవాడిగా మారిపోతాడు. మనవడితో కలిసి ఆడుతూ పాడుతూ తమ వృద్ధాప్యాన్ని కూడా మర్చిపోతుంటారు. అలాంటిది ఓ తాతయ్యకు తీరని దుంఖం ఎదురైంది. తన నాలుగేళ్ల మనవడు ప్రమాదవశాత్తు వీరుంటున్న అపార్ట్‌మెంట్ 8వ అంతస్తు నుండి కిందపడి మరణించాడు. దాంతో ఆ తాతయ్య తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. గత నాలుగేళ్లుగా మనవడి జ్ఞాపకాలతోనే గడుపుతున్నాడు.. చివరకు ఆ 69ఏళ్ల తాతయ్య కూడా అపార్ట్‌మెంట్ 8 అంతస్తు నుంచి దూకి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ విషాద సంఘటన తమిళనాడు రాష్ట్రంలో వెలుగు చూసింది. పూర్తి వివరాల్లోకి వెళితే..తమిళనాడు రాజధాని చెన్నైలోని వెప్పరిలో 69 ఏళ్ల వ్యక్తి ఎనిమిదో అంతస్తు నుంచి కిందపడి మృతి చెందాడు. మనవడు చనిపోవడంతో మనస్తాపానికి గురైన 69 ఏళ్ల వృద్ధుడు తన అపార్ట్‌మెంట్ 8వ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లుగా కుటుంబ సభ్యులు విలపిస్తూ చెప్పారు. 69 ఏళ్ల కటోథియా అనే వృద్ధుడు చెన్నైలోని వేప్పేరికి చెందినవాడు. అదే ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు. అతను వ్యాపారవేత్త. వేప్పరిలోని ఓ అపార్ట్‌మెంట్‌లోని 8వ అంతస్తులో భార్య, ఇద్దరు కూతుళ్లతో కలిసి నివాసం ఉండేవాడు.అతని పెద్ద కూతురు కొడుకు నాలుగేళ్ల దర్శన్ అంటే అతనికి ఎంతో ఇష్టం. సమయం దొరికిన ప్రతి సారి మనవడితోనే కాలక్షేపం చేసేవాడు. అయితే, 2020లో ఇంట్లో ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు దర్శన్ 8వ అంతస్తులోని అపార్ట్‌మెంట్ బాల్కనీ నుంచి పడిపోయాడు. అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో అతని కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. కటోథియా తన మనవడి మరణాన్ని తట్టుకోలేక పోయాడు. రోజులు గడుస్తున్నప్పటికీ అతడు ఆ బాధలోంచి బయటపడలేక పోయాడు. ఎంతమంది వైద్యులకు చూపించినా, ఎన్ని మందులు వాడినా ఫలితం లేకపోయింది. ఎప్పుడూ మనవడితో మాట్లాడుతున్నట్టుగానే ఉండేవాడని, ఇంట్లో అందరూ నిద్రపోయిన తరువాత బాల్కనీలో ఒక్కడే నిశ్శబ్ధంగా కూర్చోవటం చేసేవాడని, ఈ బాల్కనీ తన మనవడిని బలితీసుకుందని ఎప్పుడూ ఆవేదనగా ఉండేవాడని కుటుంబ సభ్యులు వివరించారు.

## కోట్లు పెట్టి కొన్న ఇల్లు.. తీరా కిటికీ తెరిచి చూసి పరుగో పరుగు.. అసలు ఏం జరిగిందంటే



ఉన్నంతలో పొదుపుగా జీవిస్తూ సొంత ఇంటి కోసం డబ్బు జమ చేసుకున్నారు. ఆ మొత్తాన్ని కలిపి ఒక ఇంటిని కొనుగోలు చేశారు. ఆ ఇంటి పట్ల ఎన్నో ఆశలు, ఆసక్తితో ఉన్నారు. వీలైనంత త్వరగా తమ కలల ఇంటికి మారాలని కోరుకున్నారు. అయితే, వారు త్వరలో తామెంతో ఇష్టపడి కొనుకున్న ఇంటికి షిఫ్ట్ అయి వెళ్లినప్పుడు..అక్కడ వారికి ఊహించని పరిస్థితి ఎదురైంది.

సొంతిళ్లు అనేది.. ప్రతి ఒక్కరికి తమ చిరకాల స్వప్నం. ఆ కల సాకారం చేసుకునేందుకు అందరూ ఆరాటపడుతుంటారు. ఇళ్లు కొనాలనే ఆశ, అవసరంతో చాలా మంది దాని చుట్టుపక్కల పరిసరాలు, పరిస్థితులను తెలుసుకోకుండానే.. అడుగు ముందుకు వేస్తుంటారు. మంచి ఇల్లు అని తెలియగానే వెంటనే కొనేస్తుంటారు. తీరా ఆ ఇంట్లోకి మకాం మార్చిన తరువాత అక్కడి పరిస్థితులు ఒక్కొక్కటిగా బయటపడుతుంటాయి. అలాంటి షాకింగ్ ఘటనే ఓ జంటకు కూడా ఎదురైంది. చౌకైగా లభించిన ఇల్లు.. వారికి భరించరాని భారంగా మారింది. ఇంతకీ ఏం జరిగిందో పూర్తి వివరాల్లోకి వెళితే..నివేదిక ప్రకారం, యునైటెడ్ కింగ్‌డమ్‌లో నివసిస్తున్న ఓ జంట వాల్టర్ బ్రౌన్, అతని భార్య షారన్ కెల్లీ ఎంతోకాలంగా కష్టపడి డబ్బు సంపాదించుకున్నారు. ఉన్నంతలో పొదుపుగా జీవిస్తూ సొంత ఇంటి కోసం డబ్బు జమ చేసుకున్నారు. ఆ మొత్తాన్ని కలిపి ఒక ఇంటిని కొనుగోలు చేశారు. ఆ ఇంటి పట్ల ఎన్నో ఆశలు, ఆసక్తితో ఉన్నారు. వీలైనంత త్వరగా తమ కలల ఇంటికి మారాలని కోరుకున్నారు. అయితే, వారు త్వరలో తామెంతో ఇష్టపడి కొనుకున్న ఇంటికి షిఫ్ట్ అయి వెళ్లినప్పుడు..అక్కడ వారికి ఊహించని పరిస్థితి ఎదురైంది. ఈ ఇల్లు ఎలాంటిదో తెలిసి వారు తీసుకున్న నిర్ణయం పట్ల పశ్చాతపం వ్యక్తం చేశారు.ఈ ఇంటికి సంబంధించి వాల్టర్ బ్రౌన్, అతని భార్య షారన్ కెల్లీ తమ కొనుగోలు చేసిన ఇంటి పరిసరాలను చూసి షాక్ తిన్నారు. ఆ ఇంటిని చూసిన వెంటనే వారు ఆ కొత్త ఇంటిని వదిలి వెళ్ళవలసి వచ్చింది. తమెంతగానో కష్టపడి సంపాదించిన డబ్బుతో 3,58,000 పౌండ్లు అంటే రూ. 3 కోట్ల 84 లక్షల విలువైన ఇంటిని కొనుగోలు చేశానని, అయితే దాని కిటికీలు తెరవగానే తన ముందు భిన్నమైన దృశ్యం కనిపించిందని వారు వాపోయారు. కిటికీ తెరవగానే వారికి ఒక పెద్ద డంపింగ్ యార్డ్ కనిపించింది. అయితే, ఇల్లు కొనే ముందు ఈ చెత్త కుప్పను చూశామని, దీనిపై డెవలపర్‌లకు కూడా ఫిర్యాదు చేశామని దంపతులు చెబుతున్నారు. కానీ, వారు తమకు నచ్చజెప్పారని అంటున్నారు. మీరు ఈ ఇల్లు కొనుక్కోండి, డబ్బు చెల్లింపు తర్వాత శుభ్రం చేయడం మా బాధ్యత అని చెప్పాడని అన్నారు. ఆ తర్వాత అనేక వారాలు గడిచినా ఇప్పటికీ అక్కడ చెత్త అలాగే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.అంతే కాకుండా ఇంటికి సంబంధించి.. ఇంత తక్కువలో ఇక్కడ ఇల్లు దొరకడం చాలా కష్టమని అత్యాశతో మాత్రమే కొన్నామని చెప్పాడు. అంతే కాదు ఈ ఇల్లు కట్టిన స్థలం చుట్టూ సరైన రోడ్డు కూడా లేదని అన్నారు. సోషల్ మీడియాలో వార్త వైరల్‌గా మారడంతో ఈ సంఘటన మనందరికీ ఒక పాఠం లాంటిది అంటున్నారు నిపుణులు.

## సౌదీ అరేబియాకు మరో జాక్‌పాట్.. అక్కడి సముద్రం నిండా తెల్లబంగారం నిల్వలు..!



సౌదీ ఆర్థిక వ్యవస్థకు అత్యంత బలమైన ఆదాయ వనరు చమురు నిక్షేపాలే. సౌదీ వ్యాప్తంగా చమురు బావులు, సహజ వాయువు నిల్వలు విస్తారంగా ఉండగా, సముద్రానికి సమీపంలో ఉన్న చమురు క్షేత్రాలలో తాజాగా తెల్ల బంగారం నిల్వలు గుర్తించారు. నివేదికల ప్రకారం.. సౌదీ అరేబియా ప్రభుత్వ యాజమాన్యంలోని పెట్రోలియం, సహజ వాయువు కంపెనీ సౌదీ..సౌదీ అరేబియాకు ఇప్పుడు మరో జాక్‌పాట్‌ను తగిలింది. ఇప్పటికే చమురు నిక్షేపాలు సమృద్ధిగా ఉన్న సౌదీలో ఇప్పుడు తెల్ల బంగారం నిల్వలు బయటపడ్డాయి. సౌదీ ఆర్థిక వ్యవస్థకు అత్యంత బలమైన ఆదాయ వనరు చమురు నిక్షేపాలే. సౌదీ వ్యాప్తంగా చమురు బావులు, సహజ వాయువు నిల్వలు విస్తారంగా ఉండగా, సముద్రానికి సమీపంలో ఉన్న చమురు క్షేత్రాలలో లిథియం నిల్వలు గుర్తించారు. నివేదికల ప్రకారం.. సౌదీ అరేబియా ప్రభుత్వ యాజమాన్యంలోని పెట్రోలియం, సహజ వాయువు కంపెనీ సౌదీ అరామ్‌కో అకా అరమ్‌కో, దాని చమురు క్షేత్రాలలో ఒకదాని నుండి పైలట్ ప్రాజెక్ట్ కింద లిథియంను వెలికితీసింది. సౌదీ అరేబియా మైనింగ్ వ్యవహారాల డిప్యూటీ మంత్రి ఖలీద్ బిన్ సలేహ్ అల్-ముదైఫర్, లిథియం ప్రత్యక్ష మైనింగ్‌ను ప్రోత్సహించడానికి సౌదీ ప్రభుత్వం త్వరలోనే వాణిజ్య పైలట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు.కింగ్ అబ్దుల్లా యూనివర్శిటీ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుండి ప్రారంభించబడిన లిథియం ఇన్ఫినిటీని లిహైటెక్ అని కూడా పిలుస్తారు. సౌదీ మైనింగ్ కంపెనీ మాడెన్, అరామ్‌కో సహకారంతో వెలికితీత ప్రాజెక్ట్‌కు నాయకత్వం వహిస్తుందని ఖలీద్ అల్-ముదైఫర్ ఉటంకిస్తూ రాయిటర్స్ తెలిపింది. కింగ్ అబ్దుల్లా యూనివర్శిటీ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీలో తాము అభివృద్ధి చేసిన కొత్త టెక్నాలజీ ద్వారా లిథియంను వెలికితీస్తున్నామని చెప్పారు. ఇందుకోసం వారి వద్ద అన్ని రకాలైన టెక్నాలజీ అందుబాటులో ఉందని మంత్రి చెప్పారు. చమురు క్షేత్రాల వద్ద వాణిజ్య పైలట్‌ను నిర్మిస్తున్నారు. కాబట్టి ఫీల్డ్ నుండి బయటకు వచ్చే ఉప్పునీరు నిరంతర ప్రాతిపదికన ఈ వాణిజ్య పైలట్‌కి శక్తినిస్తుందని చెప్పారు.చమురు క్షేత్రాల నుండి ఉప్పునీటి ప్రవాహాల ద్వారా లిథియం వేరు చేసి బయట తీయడానికి అయ్యే ఖర్చు ఉప్పు ఫ్లాట్ల నుండి సంగ్రహించే సాంప్రదాయ పద్ధతి కంటే ఎక్కువగా ఉందన్నారు. లిథియం ధరలు పెరిగితే ప్రాజెక్ట్ త్వరలో వాణిజ్యపరంగా మంచి లాభదాయకంగా ఉంటుందని వారు భావిస్తున్నారు. ఇప్పటకే ఎక్సాన్ మొబిల్, ఆక్సిడెంటల్ పెట్రోలియం (%వాశ్.చీ%)తో సహా ఇతర చమురు కంపెనీలు కూడా ఉప్పునీరు నుండి లిథియంను ఫిల్టర్ చేయడానికి ముందుకు వస్తున్నాయని చెప్పారు.

ఇంతకీ ఈ లిథియమ్ అంటే ఎంటనే సందేహం ఉందా..? ఇది బంగారం కన్నా ఎక్కువే. చేతిలోని స్మార్ట్‌ఫోన్, కొత్తగా కొనుక్కున్న ఎలక్ట్రిక్ కారు, ఇంటి పైకప్పుమీది సోలార్ పవర్ యూనిట్%ౌ% ఆఖరికి పంటలకు వాడే ఎరువుల వరకూ లిథియం అవసరం లేని రంగం లేదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శిలాజ ఇంధన నిల్వలు తగ్గిపోతున్నందున లిథియంను 'తెల్ల బంగారం' అని కూడా పిలుస్తారు.. ఇది చమురు, ఇతర సాంప్రదాయ శిలాజ ఇంధనాలను ప్రపంచవ్యాప్తంగా శక్తికి ప్రధమ వనరుగా మారుస్తుంది. ప్రస్తుతం, %వాఔష్టఱబఎ-ఱశీఅ (ూఱ-ఱశీఅ%) బ్యాటరీలు ఎలక్ట్రిక్ కార్లు, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్‌ల నుండి ఎమర్జెన్సీ లైట్లు, బొమ్మలు, రోజువారీ జీవితంలో ఉపయోగించే అందమైన ప్రతి గాడ్జెట్ వరకు దాదాపు ప్రతి ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌ను పవర్ అప్ చేయడానికి లిథియమ్ ఉపయోగిస్తున్నారు.

# టాయిలెట్ పేపర్‌కు ఈ ఆకులు ప్రత్యామ్నాయం కానున్నాయా?





టాయిలెట్ పేపర్ తయారీకి ప్రపంచవ్యాప్తంగా ఏటా 10 లక్షల చెట్లను కొట్టేస్తున్నారు. టాయిలెట్ పేపర్ కోసం సొంతంగా మొక్కల పెంపకం మరింత పర్యావరణ హితమా?తూర్పు కెన్యాలో మెరూ పట్టణంలో, పచ్చని, దట్టమైన ఆకులతో ఈ మొక్క భూమిపై విస్తరించి ఉంది.మెరూకు చెందిన బెంజమిన్ ముటెంబీ ప్లెక్ట్రాంథస్ బార్బటస్ అనే మొక్కను పెంచుతున్నారు. దీని ఆకులను టాయిలెట్ పేపర్‌గా వాడుతున్నారు. 1985 నుంచి ఆయన ఈ మొక్కను పెంచడం ప్రారంభించారు."మా తాత ద్వారా దీని గురించి తెలుసుకున్నా. అప్పటి నుంచి దీన్ని వాడుతున్నా. ఇది చాలా మృదువుగా, మంచి వాసనతో ఉంటుంది" అని తెలిపారు.ప్లెక్ట్రాంథస్ బార్బటస్ అనే మొక్క 2 మీటర్ల వరకు అంటే 6.6 అడుగుల వరకు పెరుగుతుంది. దీని ఆకులు దాదాపు సాధారణ టాయిలెట్ పేపర్ పరిణామంలోనే ఉంటాయి. ఇవి పుదీనా, నిమ్మ వాసనను వెదజల్లుతుంటాయి. ఈ మొక్క ఉష్ణమండల వాతావరణంతోపాటు, పాక్షిక సూర్యకాంతిలోనూ పెరుగుతాయి. ఆఫ్రికా అంతటా ఈ మొక్కలు విస్తరించాయి. కొన్నిసార్లు ఈ మొక్కలను ఆస్తుల సరిహద్దులను నిర్ణయించడానికి కూడా ఉపయోగిస్తారు."దీనిని సుదీర్ఘకాలంగా ఆఫ్రికన్ టిస్యూలాగా వినియోగిస్తున్నారు. మా ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ మొక్కను వాడతారు. ఈ మొక్కకున్న ఆకులన్నింటిని వాడిన తరువాతే అధునాతన టాయిలెట్ రోల్స్ కొంటాను" అని ముటెంబీ చెప్పారు.ముటెంబీకి ఈ ఆకులు టాయిలెట్ పేపర్ కొనే ఖర్చును తప్పిస్తున్నాయి. ఆఫ్రికాలో ఇతర వస్తువుల మాదిరే టాయిలెట్ పేపర్ ధరకూడా ఎక్కువ. టాయిలెట్స్ రోల్ ఉత్పత్తి కోసం దిగుమతి చేసుకునే కలపగుజ్జు, ఇతర పదార్థాల ధరలు ఎక్కువకావడంతో వీటి మొత్తం ఉత్పత్తి ఖర్చులో దిగుమతి చేసుకునే పదార్థాల ధరలే 75 నుంచి 80శాతం దాకా ఉంటున్నాయని కెన్యాలో తయారీదారుల సంఘం తెలిపింది.టాయిలెట్ పేపర్ తయారు చేసేందుకు ఏటా ప్రపంచవ్యాప్తంగా సుమారు 10 లక్షల చెట్లను నరుకుతున్నట్లు ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ కన్సల్టెన్సీ ఎడ్జ్ పరిశోధన తెలిపింది.వర్జిన్ వుడ్‌ను , కాగితం పరిశ్రమ భారీగా వినియోగిస్తుంటుంది. . నరికిన చెట్లలో సుమారు 35 శాతం పేపర్ ఉత్పత్తి కోసం వాడుతున్నారు.దీనివల్ల, అటవీ నిర్మూలన, జీవవైవిధ్యం దెబ్బతినడం, భూమికోతకు గురికావడం, జాతులు అంతరించిపోవడం, పర్యావరణ వ్యవస్థ దెబ్బంటోందని ఎథికల్ టాయిలెట్ పేపర్‌పై ఇటీవల రూపొందించిన ఎథికల్ కన్జ్యూమర్ రిపోర్టు వెల్లడించింది."ప్లెక్ట్రాంథస్ బార్బటస్ అనేది ఆఫ్రికన్ టాయిలెట్ పేపర్. ప్రస్తుత యువతలో చాలామందికి ఈ మొక్క గురించి పెద్దగా తెలియదు. కానీ, టాయిలెట్ పేపర్‌కు పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయంగా మారే సామర్థ్యం దీనికి ఉంది" అని సంప్రదాయ మొక్కలపై అధ్యయనం చేసే కెన్యా నేషనల్ మ్యూజియం నిపుణుడు మార్టిన్ ఒధియాంబో అన్నారు.కెన్యాలో ఎంతమంది ఈ మొక్కను టాయిలెట్ పేపర్‌గా వాడుతున్నారనే విషయమై అధికారిక సమాచారమేదీ లేదు. కానీ, ఆఫ్రికాలో చాలా ప్రాంతాల్లో ఈ మొక్కను పెంచుతున్నారు. చాలా గ్రామీణ ప్రాంతాలలో దీన్ని వాడుతున్నట్లు ఒధియాంబో చెప్పారు.ప్లెక్ట్రాంథస్ బార్బటస్ మొక్కను కోసిన తర్వాత ఒకటి లేదా రెండు నెలల్లో పూర్తి గా ఎదుగుతుంది. దీన్నికత్తిరించడానికి సుమారు 50 కెన్యన్ షిల్లింగ్స్ అంటే 30 రూపాయల వరకు ఖర్చు అవుతుంది.పరిశ్రమలు తయారు చేసే టాయిలెట్ పేపర్ సైజులోనే ఈ ఆకులు ఉంటాయి. అధునాతన ఫ్లష్ టాయిలెట్లకు లేదా మరుగుదొడ్లలో కంపోస్ట్ చేయడానికి అనుకూలంగా ఉంటాయని ఒధియాంబో చెప్పారు.ప్లెక్ట్రాంథస్ బార్బటస్ మొక్క వినియోగం, దాని ఉపయోగాలపై ఒధియాంబో ఉపన్యాసాలను వినేందుకు కెన్యాలో ఇతర ప్రాంతాల నుంచి పలువురు సందర్శకులు వస్తుంటారు. ఇతర దేశాల్లో కూడా ఈ మొక్క ఉపయోగాల గురించి తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.అమెరికాలోని ఫ్లోరిడాలో పర్యావరణహితమైన సుస్థిర జీవనం కోసం లాభాపేక్ష లేని ఒక సంస్థను నడుపుతున్న పర్యావరణ కార్యకర్త రాబిన్ గ్రీన్‌ఫీల్డ్ ఈ ప్లెక్ట్రాంథస్ బార్బటస్ ఆకులను గత ఐదేళ్లుగా వాడుతున్నారు.గ్రీన్‌ఫీల్డ్ సొంతంగా తన ఫ్లోరిడా నర్సరీలో వందకి పైగా ప్లెక్ట్రాంథస్ బార్బటస్ మొక్కలను పెంచుతున్నారు. వీటి ఆకులను ఆయన ప్రజలకు ఉచితంగా అందిస్తున్నారు. టాయిలెట్ పేపర్ కోసం ఈ మొక్కలను పెంచాలని ప్రజలను ప్రోత్సహిస్తున్నారు.ఇప్పటి వరకు, వందల మందికి ఈ మొక్క ఆకులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మొక్కను వాడిన ప్రజల నుంచి సానుకూలమైన స్పందన వచ్చిందని గ్రీన్‌ఫీల్డ్ తెలిపారు డబ్ల్యూఈపీఏ అనేది యూరప్‌లోనే అతిపెద్ద టాయిలెట్ పేపర్ తయారీదారుల్లో ఒకటి. ఇటువంటి కంపెనీలు, సంప్రదాయ టాయిలెట్ పేపర్ వల్ల కలుగుతున్న పర్యావరణ ప్రభావాన్ని ప్రత్యామ్నాయ మార్గాలలో తగ్గిస్తున్నాయి.ఫైబర్లను బ్లీచింగ్ చేయని టాయిలెట్ పేపర్‌ను ఉత్పత్తి చేసేందుకు రీసైకిల్ చేసిన కార్డుబోర్డును వాడే సరికొత్త విధానాన్ని అభివృద్ధి చేసినట్లు డబ్ల్యూఈపీఏ అధికార ప్రతినిధి చెప్పారు."సాధారణంగా కాగితంగా మార్చడానికి ముందు చెక్కగుజ్జును బ్లీచ్ చేస్తారు. దీనివల్ల పర్యావరణంలోకి క్లోరినేటెడ్ కాంపౌండ్లు విడుదల అవుతాయి. కార్బన్ ఆధారిత వస్తువులకు ఈ కాంపౌండ్లు ప్రతిస్పందిస్తాయి. క్యాన్సర్, ఇతర ఆరోగ్య ప్రమాదాలను దారితీసే అత్యంత హానికరమైన రసాయనాలుండే డయాక్సిన్లను ఇవి సృష్టిస్తాయి" అని నేచురల్ రిసోర్సస్ డిఫెన్స్ కౌన్సిల్ నివేదిక తెలిపింది.ఈ కౌన్సిల్ ఓ లాభాపేక్ష లేని సంస్థ.అయితే, ప్లెక్ట్రాంథస్ బార్బటస్ పండించే ప్రాంతాలు, దేశాలపై కూడా పరిమితులు ఉన్నాయని మిస్సోరి బొటానికల్ గార్డెన్ అసోసియేట్ సైంటిస్ట్ చెప్పారు.

ఉదాహరణకు, దక్షిణాఫ్రికాలో ప్లెక్ట్రాంథస్ బార్బటస్‌ను ఆక్రమణ(స్థానికేతర) జాతుల్లో ఒకదానిగా పరిగణిస్తారు. వీటిని అక్కడ పెంచడం, విక్రయించడం నిషేధం. స్థానికేతర జాతుల మూలంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఏటా 423 బిలియన్ డాలర్ల(రూ.35,81,689 కోట్ల) నష్టం వాటిల్లుతోంది. జీవవైవిధ్య నష్టానికి ఇదే ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి.అయితే, ప్రధాన స్రవంతిలోకి ఈ మొక్క వెళ్లడానికి ఉన్న అతిపెద్ద సవాలు, ప్రజల ఆమోదం. నైరోబీలో ఉన్న తన ప్లాంట్ నర్సరీపై ఒధియాంబో ఆశాజనకంగానే ఉన్నారు."టాయిలెట్ పేపర్‌గా ఈ మొక్కలను వాడేందుకు కొందరు వెనకడుగు వేయొచ్చు. కానీ, ఈ మొక్క ప్రయోజనాలను తెలుసుకున్నాక, ఇది పర్యావరణహితమైన ప్రత్యామ్నాయంగా నిలవనుందని నమ్ముతున్నా" అని చెప్పారు ఒధియాంబో.

## యాపిల్ కంపెనీపై కాంగో దేశం ఎందుకు కేసు పెట్టింది?



యాపిల్ కంపెనీ అనుబంధ సంస్థలు 'కాన్‌ఫ్లిక్ట్ మినరల్స్' వాడుతున్నాయంటూ ఫ్రాన్స్, బెల్జియం దేశాలలో డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో క్రిమినల్ ఫిర్యాదులు దాఖలు చేసింది. తూర్పు డీఆర్ కాంగోలోని సాయుధ గ్రూపుల ఆధీనంలోని గనులలో ఈ ఖనిజాలు ఉన్నాయి.ఈ సాయుధ గ్రూపులు చేస్తున్న నేరాలలో యాపిల్‌కు పాక్షిక బాధ్యత ఉందని కాంగో ప్రభుత్వం తరపు న్యాయవాదులు ఆరోపించారు.యాపిల్ ఈ ఆరోపణలను ఖండించింది. కాగా, దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఈ ఆధారాలు సరిపోతాయో లేదో ఫ్రాన్స్, బెల్జియంలోని అధికారులు పరిశీలించనున్నారు. కాన్‌ఫ్లిక్ట్ మినరల్స్ (ఖనిజాలు) అంటే టిన్, టాంటాలమ్, టంగ్‌స్టన్, గోల్డ్.. వీటిని 3టీజీ మినరల్స్ అని పిలుస్తారు. వీటిని స్మార్ట్‌ఫోన్, ఇయర్‌ఫోన్, కంప్యూటర్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలలో వాడుతుంటారు. ఈ 3టీజీ ఖనిజాలకు కాంగో నిలయంగా ఉంది.కాంగో తూర్పు ప్రాంతంలో ఈ గనులు ఉన్నాయి. ఈ ఖనిజాల కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న డిమాండ్ కారణంగా కాంగో- పొరుగున ఉన్న రువాండా మధ్య ఘర్షణ తలెత్తింది.కాంగో న్యాయవాదులు విడుదల చేసిన ప్రకటనలో.. యాపిల్ సప్లై చెయిన్‌లో 'బ్లడ్ మినరల్స్' (అసాంఘిక శక్తులకు నేరాలు చేయడానికి ఈ ఖనిజాల ద్వారా అందే నిధులు) ఉన్నాయని తెలిపారు.సాయుధ గ్రూపుల అధీనంలోని గనుల నుంచి టిన్, టాంటాలమ్, టంగ్‌స్టన్‌లను సేకరించి "అంతర్జాతీయ సప్లై చెయిన్ ద్వారా తరలిస్తున్నారు" అని న్యాయవాదులు ఆరోపిస్తున్నారు."ఈ చర్యలు మిలీషియా, టెర్రరిస్టు గ్రూపులకు నిధులు సమకూర్చడం ద్వారా మరింత హింస, సంఘర్షణకు కారణమయ్యాయి. అదే సమయంలో పిల్లలను బలవంతంగా కార్మికులుగా మార్చడం, పర్యావరణ వినాశనానికి దారితీశాయి" అని ఆ ప్రకటనలో తెలిపారు.

కాంగో ఆరోపణలను యాపిల్ సంస్థ ఖండించింది. తన ఖనిజాల సరఫరాదారులకు అత్యున్నత పారిశ్రామిక ప్రమాణాలున్నాయని పేర్కొంది."ఈ సంవత్సరం ప్రారంభంలో సదరు ప్రాంతంలో ఘర్షణలు పెరగడంతో కాంగో, రువాండా నుంచి వచ్చే టిన్, టాంటాలమ్, టంగ్‌స్టన్, బంగారం తీసుకోవద్దని మా సరఫరాదారులకు, ఖనిజాల శుద్ధిదారులకు తెలియజేశాం ".కాంగో తూర్పు ప్రాంతంలో ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. వాటికి ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉండటం దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో యుద్ధాలకు దారితీసింది.చట్టబద్ధమైన గనులతోపాటు సాయుధ గ్రూపుల అధీనంలో ఉన్న గనుల నుంచి పెద్ద మొత్తంలో ఖనిజాలు పొరుగున ఉన్న రువాండాకు రవాణా అవుతున్నాయని, తరువాత అవి మన ఫోన్లు, కంప్యూటర్లలో చేరుతున్నాయని హక్కుల సంఘాలు ఎప్పటి నుంచో ఆరోపిస్తున్నాయి.యాపిల్‌పై కాంగో ప్రభుత్వ చర్యలను గతంలో మీడియా స్టంట్‌గా పేర్కొన్న రువాండా యాపిల్‌కు ఖనిజాలు విక్రయించడం లేదని స్పష్టం చేసింది. ప్రజలను నిర్బంధ కూలీలుగా మార్చడానికి ఈ 'కాన్‌ఫ్లిక్ట్ మినరల్స్' సరఫరా కారణమవుతోందని యూరోపియన్ కమిషన్ వెబ్‌సైట్ తెలిపింది. ఈ ఖనిజాలను కేవలం చట్టబద్ధమైన గనుల నుంచే తీసుకోవాలని సూచించింది.

'కాన్‌ఫ్లిక్ట్ మినరల్స్' సరఫరా నియంత్రణ కోసం 2021 జనవరి 1న యూరోపియన్ యూనియన్ అంతటా ఒక నియంత్రణను కూడా తీసుకొచ్చింది.అయితే, ఈయూ తన నియంత్రణను టిన్, టాంటాలమ్, టంగ్‌స్టన్, బంగారం వరకు మాత్రమే పరిమితం చేసింది. ఎందుకంటే ఈ నాలుగు ఖనిజాలే తరచుగా సాయుధ-సంఘర్షణలు, మానవ హక్కుల ఉల్లంఘనలతో ముడిపడి ఉంటున్నాయి.

ఈ ఖనిజాల వాణిజ్యాన్ని నిరోధించడంలో సహాయపడటానికి పలు నియమాలను కూడా రూపొందించారు.పరిశ్రమ, పౌర సమాజం, ఇతర ప్రభుత్వాల సహకారంతో 35 అభివృద్ధి చెందిన దేశాల సమూహం అయిన ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఈసీడీ) నిపుణులు వీటిని రూపొందించారు. ఈ ఖనిజాలపై అమెరికా కూడా చట్టం చేసింది.

## తల్లి హత్య కేసు.. భారత సంతతి వ్యక్తికి యూకేలో జీవిత ఖైదు!

**తల్లి భజన్ కౌర్ పై దాడి చేసి చంపేసిన కొడుకు సిందీప్ సింగ్**

**తూర్పు ఇంగ్లండ్‌లోని లీసెస్టర్‌లో ఘటన**

**16 రోజుల విచారణ తర్వాత సింగే హత్యకు పాల్పడినట్లు తేల్చిన లీసెస్టర్ క్రౌన్ కోర్టు**




తల్లి హత్య కేసులో దోషిగా తేలిన 48 ఏళ్ల భారత సంతతి వ్యక్తికి బ్రిటన్ కోర్టు తాజాగా జీవిత ఖైదు విధిస్తూ తీర్పునిచ్చింది. తూర్పు ఇంగ్లండ్‌లోని లీసెస్టర్‌లో ఈ ఘటన జరిగింది. వారు నివాసం ఉంటున్న ఇంట్లోనే 76 ఏళ్ల తల్లిపై దాడి చేసి సదరు వ్యక్తి హత్యకు పాల్పడినట్లు కోర్టు విచారణలో తేలింది.

వివరాల్లోకి వెళితే.. మే 13న అనుమానాస్పదంగా చనిపోయిన భజన్ కౌర్ తల, ముఖంపై తీవ్ర గాయాలు కావడం లీసెస్టర్‌షైర్ పోలీసులు గుర్తించారు. దాంతో ఆమె కుమారుడు సిందీప్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని లీసెస్టర్ క్రౌన్ కోర్టులో హాజరుపరిచారు. 16 రోజుల విచారణ అనంతరం సింగ్ హత్యకు పాల్పడినట్లు కోర్టు తేల్చింది. దాంతో తాజాగా అతనికి జీవిత ఖైదు విధించింది. ఈస్ట్ మిడ్‌ల్యాండ్స్ స్పెషల్ ఆపరేషన్స్ యూనిట్ మర్డర్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌కి చెందిన డిటెక్టివ్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ మార్క్ సింస్కీ మాట్లాడుతూ.. "ఇది తీవ్ర కలత కలిగించే కేసు. తన తల్లి కౌర్ ని చంపిన తర్వాత సింగ్ ఆమె మృతదేహాన్ని తన ఇంటి తోటలో పూడ్చిపెట్టేందుకు ప్రయత్నించాడు. దానికోసం బయటకు వెళ్లి పలుగు, ఒక గోనె సంచి కొన్నాడు. కానీ అతను ఆ పని చేయలేకపోయాడు. ఆ తర్వాత ఇంటి నుంచి వాసన రావడంతో కంగారు పడ్డాడు. ఈ క్రమంలో భజన్ కౌర్ గురించి బంధువులు వాకబు చేసిన సమయంలోనూ అతడు తప్పుడు సమాచారం ఇచ్చాడు. అలాగే అధికారులను కూడా తప్పుదోవ పట్టించాడు. కానీ, ఇంటి నుంచి వాసన రావడంతో బంధువులు అనుమానంతో పోలీసులకు చేసిన ఫిర్యాదు మేరకు విచారణ మొదలైంది. ఈ క్రమంలో ఇంట్లోనే ఆమె మృతదేహాన్ని గుర్తించడం జరిగింది. మొదట తనకు ఏమీ తెలియదని సింగ్ బుకాయించాడు. కానీ, ఆ తర్వాత తానే తల్లిని కడతేర్చినట్లు అంగీకరించాడు" అని డిటెక్టివ్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.